




RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

నిజానికి రాయల్ స్వరం
ద్వి భాషా దినపత్రిక
ROYAL JOURNALISM

గుంటూరు, సంపుటి : 03 సంచిక : 144 | శుక్రవారం 30 - 1 - 2026 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-03 ISSUE - 144 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 30 FRIDAY January 2026 PAGES : 8 Rs :2-00


## ఏప్రిల్ 1 నుంచి నేతన్నలకు ఉచిత విద్యుత్

### చేసిన తప్పు కప్పిపుచ్చుకోడానికి జగన్ బ్యాచ్ బుకాయింపు : మంత్రి సవిత మండిపాటు




రాయల్ జర్నలిజం (అమరావతి), జనవరి 29: నేతన్నలకు ఎన్నికల్లో ఇచ్చిన మరో కీలక హామీని నెరవేరుస్తూ కూటమి ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పిందని, ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి ఉచిత విద్యుత్ పథకం అమలు చేయనున్నామని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి మగ్గాలకు 200 యూనిట్లు, మర మగ్గాలకు 500 యూనిట్లను ఉచితంగా అందజేయనున్నట్లు వెల్లడించారు. ఈ పథకం అమలులో భాగంగా ఏడాదికి రూ.85 కోట్ల మేర ప్రభుత్వ ఖజానాపై భారం పడనున్నట్లు తెలిపారు. తిరుపతి లడ్డూ కల్తీ జరిగిందని సుప్రీం కోర్టు సిట్ తేల్చిందని, ఆ తప్పులను కప్పిపుచ్చుకోడానికి జగన్ బ్యాక్ బుకాయిస్తోందని మండిపడ్డారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఆనాడు అన్న ఎన్టీఆర్, నేడు సీఎం చంద్రబాబునాయుడు నేతలన్నలకు అండగా ఉంటున్నారన్నారు. 2014-19 టీడీపీ పాలన నేతన్నలకు స్వర్ణయుగమన్నారు. గత ఎన్నికలకు ముందు సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్ ఇచ్చిన మాటకు కట్టుబడుతూ, కూటమి ప్రభుత్వం హామీలను నెరవేర్చుతోందన్నారు. దీనిలో భాగంగా నేతన్నలకు ఇచ్చిన కీలక హామీ ఉచిత విద్యుత్ పథకం అమలుకు కూటమి ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. వచ్చే ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి ఈ పథకం అమలు చేయనున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. మగ్గం కలిగిన నేతన్నలకు 200 యూనిట్లు, మరమగ్గం ఉన్న చేనేతలకు 500 యూనిట్లు ఉచితంగా అందజేయనున్నామన్నారు. మగ్గం కలిగిన 93 వేల కుటుంబాలు, మర మగ్గాలు వాడుతున్న 10,534 కుటుంబాలు మొత్తం 1,03,534 కుటుంబాలకు ఉచిత విద్యుత్ పథకంతో లబ్ది కలుగనుందన్నారు. ఈ పథకం అమలుతో ప్రభుత్వంపై ఏడాదికి రూ.85 కోట్లకుపైగా భారం పడనున్నట్లు వెల్లడించారు. మగ్గం వాడే నేతన్నకు నెలకు రూ.720లు, ఏడాదికి రూ.8,640లు ఆదా కానున్నట్లు తెలిపారు. మర మగ్గం లబ్ధిదారులకు నెలకు రూ.1800లు, ఏడాదికి రూ.21,600లు ఆర్థికంగా లబ్ధికలుగుతున్నట్లు వెల్లడించారు.

**నేతన్నలకు ఆర్థిక భరోసా**

రాష్ట్రంలో చేనేత రంగ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని, ఆర్థిక భరోసా కలిగించేలా నిర్ణయాలు తీసుకుంటున్నామని మంత్రి సవిత తెలిపారు. ఇందులో భాగంగా అధికారంలోకి రాగానే 50 ఏళ్ల నిండిన నేతన్నలకు నాలువేల రూపాయల పెన్షన్లు అందజేస్తున్నామన్నారు. ఇలా రాష్ట్రంలో 87,280 మందికి నేతన్నలకు పెన్షన్లు అందజేస్తున్నామన్నారు. రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెన్షన్లు పెంచడం వల్ల నేతన్నకు నెలకు రూ.1000 చొప్పున్న ఏడాదికి రూ.12 వేల మేర ఆర్థిక లబ్ధి కలుగుతోందన్నారు. గడిచిన రెండు నెలల్లో ఆప్కో ద్వారా చేనేత సహకార సంఘాలకు రూ.7 కోట్ల మేర బకాయిలు చెల్లించామన్నారు. ఈ ఏడాది మొదటి విడత త్రిఫ్ట్ ఫండ్ నిధుల్లో భాగంగా రూ.1.67 కోట్లు మంజూరు చేశామన్నారు. ఎన్ హెచ్డీసీ ద్వారా నూలుపై 15 శాతం రాయితీ అందజేస్తున్నామన్నారు. నేతన్నలకు ఇచ్చే ప్రాసెసింగ్ ఛార్జీలు పెంచామని మంత్రి సవిత వెల్లడించారు.

**నేతన్నలకు గౌరవప్రదమైన జీవనమే లక్ష్యం**

నేతన్నలకు 365 రోజుల పాటు ఉపాధి కల్పనలో భాగంగా కీలక ఒప్పందాలు చేసుకుంటున్నట్లు మంత్రి సవిత తెలిపారు. కో ఆప్టెక్స్, టాటా తనేరియా, బిర్లా ఆద్యం సంస్థలతో ఒప్పందాలు చేసుకున్నామన్నారు. ఆప్కోలో రెడీ మేడ్ దుస్తుల అమ్మకాలతో నేతన్నలకు పెరిగిన ఉపాధి పెరిగిదన్నారు. ఈ కామర్స్ లో ద్వారా చేనేత వస్త్రాలను విక్రయిస్తున్నామన్నారు. విశాఖలో 5 ఎకరాల్లో రూ.172 కోట్లతో యూనిటీ మాల్ నిర్మిస్తున్నామన్నారు. ఎమ్మిగనూరు, రాయదుర్గం, మైలవరం, పామిడిలోనూ టెక్స్ టైల్స్ పార్కులు, మంగళగిరిలో మెగా టెక్స్ టైల్ పార్కు ఏర్పాటు చేయనున్నామన్నారు. ధర్మవరంలో రూ.30 కోట్లతో మెగా క్లస్టర్ నిర్మిస్తున్నామన్నారు. పిఠాపురంలో మెగా క్లస్టర్ నిర్మాణానికి చర్యలు ప్రారంభించామన్నారు. రాష్ట్రంలో రూ.10.44 కోట్లతో 10 మినీ క్లస్టర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం అందించిన ప్రోత్సాహంతో ఏపీ చేనేత రంగం అభివృద్ధి పథంలో పయనిస్తోందన్నారు. జాతీయ స్థాయిలో ప్రకటించిన ఓడీ ఓపీ అవార్డుల్లో రాష్ట్రానికి తొమ్మిది అవార్డులొస్తే, వాటిలో నాలుగు అవార్డులు చేనేత ఉత్పత్తులకే వచ్చాయన్నారు. రాష్ట్రంలో చేనేత పరిశ్రమ అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలకు గాను జాతీయ స్థాయిలో ఒక బంగారు పతకం లభించిందన్నారు. నేతన్నలకు గౌరవప్రదమైన జీవనం అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సవిత తెలిపారు.

**కల్తీకి కేరాఫ్ అడ్రాస్ జగన్**

వెంకన్న ఆస్తుల కొట్టేయన్న కుట్రతో పవిత్రమైన లడ్డూ ప్రసాదాన్ని జగన్ కల్తీ చేయించారని మంత్రి సవిత మండిపడ్డారు. తిరుపతి లడ్డూ కల్తీ జరిగిందని సుప్రీం కోర్టు ఏర్పాటు చేసిన సిట్ స్పష్టంచేసిందన్నారు. పామాయిల్, ఇతర కెమికల్స్ తో తిరుపతి లడ్డూ కల్తీ జరిగిందని, నెయ్యిలేదని సుప్రీం కోర్టు ఏర్పాటు చేసిన సిట్ స్పష్టం చేసిందన్నారు. జంతుకొవ్వు లేదు కదా...అని చేసిన తప్పు కప్పిపుచ్చుకోడానికి వైసీపీ బ్యాచ్ బుకాయిస్తోందన్నారు. తిరుపతి లడ్డూ కల్తీ జరగడం వాస్తవమన్నారు. మద్యం కల్తీ చేయడమే కాకుండా చివరికి వెంకన్న ప్రసాదాన్ని సైతం కల్తీ చేశారని మండిపడ్డారు. కల్తీకి కేరాఫ్ అడ్రాస్ జగన్ అని తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. తిరుపతి లడ్డూ కల్తీ విషయంలో చట్టం తనపని తానుచేసుకుపోతుందని మంత్రి సవిత నర్మగర్భ వ్యాఖ్యలు చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర చేనేత, జౌళి శాఖ ముఖ్య ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా పాల్గొన్నారు.

## కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడికి విజయసాయిరెడ్డి విజ్ఞప్తి



అమరావతి: భారత విమానయాన రంగంలో భద్రతా ప్రమాణాలను పటిష్టం చేయడంపై తక్షణమే దృష్టి సారించాలని మాజీ రాజ్యసభ సభ్యుడు విజయసాయి రెడ్డి కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడును కోరారు. దేశంలో విమాన ప్రయాణాలు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో, భద్రతాపరమైన చర్యలు కూడా అదే స్థాయిలో ఉండాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.విజయసాయి రెడ్డి తన ప్రకటనలో పలు కీలక అంశాలను ప్రస్తావించారు. "భారత్‌లో దేశీయ విమాన ప్రయాణికుల సంఖ్య ఏటా 10 నుంచి 12 శాతం పెరుగుతోంది. 2047 నాటికి దేశవ్యాప్తంగా 400 విమానాశ్రయాలను ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో ముందుకు వెళుతున్నప్పుడు, ఆ వృద్ధికి తగ్గట్టుగా విమాన ట్రాఫిక్ భద్రతను కూడా మెరుగుపరచాలి" అని ఆయన పేర్కొన్నారు.ఇటీవల కాలంలో చోటుచేసుకుంటున్న కొన్ని సంఘటనల వల్ల ప్రయాణికుల్లో భద్రతపై విశ్వాసం సన్నగిల్లుతోందని విజయసాయి రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ)ను ఆధునికీకరించాలని, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ఏటీసీ)లో సిబ్బందిని, సాంకేతికతను బలోపేతం చేయాలని సూచించారు. విమానాల నిర్వహణలో లోపాలు లేకుండా కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. ఈ కీలకమైన అంశంపై కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు వ్యక్తిగతంగా దృష్టి సారించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.




## లడ్డూ కల్తీ పాపం జగన్ అండ్ కో..దే

### కల్తీ నెయ్యి వాడారని సిట్ తేల్చింది
### వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

ఒంగోలు,: జగన్ హయాంలో తిరుపతి లడ్డూను కల్తీ చేశారని.. ఆ పాపం జగన్ అండ్‌కో దేనని ఏపీ వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ధ్వజమెత్తారు. కోట్లాదిమంది భక్తులు ఆరాధించే తిరుమల లడ్డూ తయారీకి కల్తీ నెయ్యి వాడారని సిట్ నివేదిక ఇచ్చిందని ప్రస్తావించారు. కెమికల్స్ ఉపయోగించి లడ్డూ తయారు చేశారని ఆగ్రహించారు. ఈ మేరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై సత్యకుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ.250 కోట్ల అవినీతి చేసిన వాళ్లని జైలుకు పంపితే దాన్ని రెడ్‌బుక్ రాజ్యాంగం అని ఎలా మాట్లాడుతున్నారని ప్రశ్నించారు. ప్రకాశం జిల్లాలో మంత్రి సత్యకుమార్ గురువారం పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తప్పు చేసిన వాళ్లని వదిలేయండి, రప్పా రప్పా అన్న వాళ్లని వదిలేయండి, తలలు ఎగరేసి నరుకుతామనే వాళ్లని ఉపేక్షించాలనేలా జగన్ మాట్లాడుతున్నారని ్÷ర్ అయ్యారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ప్రధాని నరేంద్ర మోదీల వల్ల.. ప్రజలకు అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందుతున్నా యని స్పష్టం చేశారు. ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగిన ఓ వ్యక్తిగత విషయాన్ని వైసీపీ బూతద్దంలో చూపిస్తోందని మంత్రి సత్యకుమార్ దుయ్యబట్టారు. 'వ్యక్తిగత విషయాలను కూటమి ప్రభుత్వానికి రుద్దే ప్రయత్నం వైసీపీ చేస్తోంది. జగన్ మాటలు చూసి ఆయన అవగా హన రాహిత్యంపై నవ్వొస్తోంది. సొంత బాబాయ్‌కు గొడ్డలి పోటు వేసి గుండెపోటుగా నమ్మించాలని జగన్ చూశారు. సొంత చెలలెలి మీదే తండ్రిని చంపిన కేసు మోపేందుకు కుట్రపన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తీసుకువచ్చి భూములు కొట్టేయాలని ప్రయత్నించారు. సొంత ఖజానా నింపుకోవడం కోసం నాణ్యత లేని మద్యం అమ్మి ప్రజల ప్రాణాలు తీయడం జగన్‌కు పాపంగా అనిపించడం లేదు. ప్రజా సమస్యలు ప్రస్తావించకుండా బాధ్యతలు విస్మరించి అసత్య ప్రచారాలు చేసుకుంటున్నారు' అని మంత్రి ధ్వజమెత్తారు. కదిరిలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో గర్భిణి మరణిస్తే.. ఆస్పత్రి మూసివేశామని మంత్రి సత్యకుమార్ స్పష్టం చేశారు. 'ప్రభుత్వ ఆస్పత్రిలో మరణించినట్లుగా వైసీపీ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ప్రజాస్వామ్యంపై గౌరవముంటే జగన్ అసెం బ్లీకి వచ్చి మాట్లాడాలి. వారానికి ఒకరోజు విజిటర్ పొలిటీషి యన్‌లా జగన్ ఏపీకి వచ్చి పోతున్నారు. జగన్‌కు ఇప్పటికే ప్రజలు గుణపాఠం చెప్పారు. ఆత్మ విమర్శ చేసుకుని సరైన మార్గంలోకి రాకపోతే.. మీ రాజకీయ సమాధి మీరే కట్టుకున్నట్లే. ఏపీలో అమాయకులను మా ప్రభుత్వం అరెస్ట్ చేయలేదు. మద్యం కేసులో ఉన్నవాళ్లు, ప్రజల ప్రాణాలు తీసినవాళ్లు, పోలింగ్ బూతుల్లోకి వెళ్లి గొడ్డలితో దాడులు చేసిన వాళ్లే అరెస్టయ్యారు' అని మంత్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.


## మేడారంలో మొక్కులు చెల్లించుకున్న కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, జువల్ ఓరం



హైదరాబాద్: ఆసియాలోనే అతిపెద్ద గిరిజన పండుగగా ప్రసిద్ధి చెందిన మేడారం సమ్మక్క - సారలమ్మ జాతరను కేంద్ర మంత్రులు గురువారం సందర్శించారు. కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ మంత్రి జువల్ ఓరం, బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి వనదేవతలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రవేశ ద్వారం వద్ద వారికి రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్ సాదర స్వాగతం పలికారు.గిరిజన డప్పు వాయిద్యాల మధ్య ఆలయంలోకి ప్రవేశించిన కేంద్ర మంత్రులు, గద్దెలపై 'నిలువెత్తు బంగారం' సమర్పించి తమ మొక్కులను చెల్లించుకున్నారు. అనంతరం జువల్ ఓరం మీడియాతో మాట్లాడుతూ, సమ్మక్క - సారలమ్మ జాతర గిరిజనుల మహా కుంభమేళా అని అభివర్ణించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదేశాల మేరకు, 20 ఏళ్ల తర్వాత మళ్లీ ఇక్కడికి రావడం సంతోషంగా ఉందన్నారు. గిరిజన సంక్షేమానికి కేంద్రం కట్టుబడి ఉందని, పీఎం జన్?మన్ పథకం కింద రూ. 24,000 కోట్లు, తెలంగాణకు 23 ఏకలవ్య పాఠశాలలు కేటాయించినట్లు తెలిపారు.కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ, జాతర అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పనిచేస్తున్నాయని చెప్పారు. ఈ ప్రాంత పర్యాటక అభివృద్ధికి రూ. 80 కోట్లు, రామప్ప ఆలయానికి రూ. 40 కోట్లు, జాతర ఏర్పాట్లకు ఈ ఏడాది రూ. 3.70 కోట్లు కేటాయించినట్లు వివరించారు. మేడారంలో సమ్మక్క - సారలమ్మ పేరుతో రూ. 890 కోట్ల వ్యయంతో సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నామని, ఇప్పటికే పనులు ప్రారంభమయ్యాయని వెల్లడించారు. త్వరలోనే ప్రధాని ఈ ప్రాజెక్టును లాంఛనంగా ప్రారంభిస్తారని ఆయన స్పష్టం చేశారు.

## స్కామ్‌లకు కేంద్రంగా తెలంగాణ

- కుంభకోణాలు, అవినీతి వ్యవహారాలు: టీవీ సిరియల్‌లా సాగుతున్న ట్యాపింగ్
- మంత్రుల మధ్య తీవ్రస్థాయిలో విభేదాలు: మండిపడ్డ బిజెపి ఎంపి డాక్టర్ లక్ష్మణ్



న్యూఢిల్లీ: తెలంగాణ రాష్ట్రంలో స్కామ్‌లు వేగంగా పరిగెడుతున్నాయని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ వ్యాఖ్యలు చేశారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. ఎన్నికల ముందు ఎన్నో హామీలు ఇచ్చారని.. కానీ అమలు కావడం లేదని ఆరోపించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చి రెండేళ్లు గడిచినా, వైఫల్యాలను మెరుగుపరచడానికి కాలయాపన చేస్తున్నారని వ్యాఖ్యానించారు. తెలంగాణలో కుంభకోణాలు, అవినీతి, మంత్రుల మధ్య గొడవలు రోజువారీ వార్తలుగా మారాయని లక్ష్మణ్ తెలిపారు. రాష్ట్రం స్కామ్‌లకు పరిశోధన కేంద్రంగా మారిందని ఆయన అన్నారు. కేసీఆర్‌కు సిట్ నోటీసులు ఇవ్వడంపై స్పందిస్తూ.. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని రోజువారీ టీవీ సీరియల్‌గా మార్చారని, రోజుకో పేరును ప్రస్తావిస్తూ సిట్ పేరిట కాలయాపన చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏమీ సాధించలేదన్నారు. ఫోన్ ట్యాపింగ్ సూత్రధారులను శిక్షించిన పాపాన పోలేదని ఎంపీ విమర్శించారు. తెలంగాణలో బీజేపీ డబుల్ ఇంజన్ సర్కార్ వస్తుందనే అనే భయంతో బీఆర్ఎస్, కాంగ్రెస్ కలిసి గేమ్ ఆడుతున్నాయని ఎంపీ ఆరోపించారు. మున్సిపాలిటీలలో కనీస సదుపాయాలు కల్పించడం లేదన్నారు. 106 మున్సిపాలిటీల అభివృద్ధికి ఎన్ని కోట్లు ఖర్చు చేశారో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం స్మార్ట్ సిటీ, పట్టణాల అభివృద్ధి కోసం పని చేస్తోందని.. కానీ రాష్ట్ర ప్రభుత్వం పారిశుద్ధ్య కార్మికుల జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితిలో ఉందని విమర్శించారు. బీజేపీకి ఓటు వేస్తేనే ప్రోగ్రెస్ జరుగుతుందని ఆయన అన్నారు. కాంగ్రెస్ ఒక వర్గాన్ని సంతోషపరచడం కోసమే పని చేస్తోందని ఆరోపించారు. రాహుల్ గాంధీ.. ఓ ఫెయిల్యూర్ నాయకుడు అని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ అన్నారు.

# కిమ్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



రాయల్ జర్నలిజం (నాగులుప్పలపాడు), జనవరి 29:
ఒంగోలు కిమ్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో మండలంలోని ఈదుమూడి గ్రామం నందలి టిడిపి పార్టీ టిడిపి కార్యాలయం నందు గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరం నందు కంటికి సంబంధించిన పరీక్షలు నిర్వహించి ఈసీజీ, బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి గుండె, కిడ్నీ పేషెంట్లకు వైద్యులు తగు జాగ్రత్తలు చెప్పారు. ఈ సందర్భంగా కిమ్స్ హాస్పిటల్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ షేక్ రఫీ మాట్లాడుతూ వైద్య రంగంలో మెరుగైన వైద్య సేవలను అందిస్తూ ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో వైద్య ప్రదాయినిగా పేరుగాంచిన ఒంగోలు కిమ్స్ హాస్పిటల్ నూతనంగా క్యాన్సర్ హాస్పిటల్ నిర్మించి క్యాన్సర్ వ్యాధికి కూడా చికిత్స అందిస్తున్నట్టు తెలిపారు. ఈ శిబిరంలో 260 మందికి పైగా వైద్య పరీక్షలు పొందగా రోగనిద్దారణ జరిగిన 45మంది పేషెంట్లకు ఒంగోలు కిమ్స్ హాస్పిటల్ నందు ఆరోగ్యశ్రీ, ఈఎస్ఐ, ఈహెచ్ఎస్, ఈసిహెచ్ఎస్, రైల్వే, ఎఫ్ సి ఐ కార్డుల ద్వారా ఉచితంగా ఆపరేషన్ నిర్వహిస్తామని, ప్రతి ఒక్కరికి కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తామని ఆయన తెలిపారు. ఈ క్యాంప్ నందు డాక్టర్ రామాంజనేయులు, ఆప్తమాట్రిక్స్ ప్రేమ్ కుమార్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఆశావర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

## కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి - సీఐటీయూ

రాయల్ జర్నలిజం (బాపట్ల) జనవరి 29 : ఆశావర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, కనీస వేతనం నెలకు రూ.26,000 అమలు చేయాలని సీఐటీయూ డిమాండ్ చేసింది. కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు 2026 ఫిబ్రవరి 12న నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెలో బాపట్ల జిల్లా ఆశావర్కర్లందరూ పాల్గొంటారని ఆశావర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ ప్రకటించింది. ఈ మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి (డీఎంహెచ్ఓ) విజయమ్మకు సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా ఆశావర్కర్స్ యూనియన్ బాపట్ల జిల్లా కార్యదర్శి ఎం. వెంకటేశ్వరమ్మ మాట్లాడుతూ, కార్మికులను యజమానులకు కట్టు బానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోడ్స్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గత 20 సంవత్సరాలుగా ఆశావర్కర్లు పేద ప్రజలకు కీలకమైన ఆరోగ్య సేవలు అందిస్తున్నారని, ప్రభుత్వం వారి సేవలను గుర్తించి గౌరవించాలని కోరారు. ఆశావర్కర్లకు కనీస వేతనం రూ.26,000 అమలు చేయాలని, అన్ని రకాల సెలవులు కల్పించాలని, దహన సంస్కారాల ఖర్చులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కొత్త నియామకాలను ప్రభుత్వమే చేపట్టాలని, ఆశావర్కర్లకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని, ఆరోగ్య రంగానికి జిడిపిలో 6 శాతం నిధులు కేటాయించాలని కోరారు. అలాగే ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, అమ్మకాలను నిలిపివేయాలని, ప్రజా సంపదను కాపాడాలని, ఆశావర్కర్లకు రూ.10 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఎఎన్ఎం, జిఎన్ఎంఎం శిక్షణ పొందిన ఆశావర్కర్లకు పర్మినెంట్ పోస్టుల భర్తీ సందర్భంగా ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ డిమాండ్ల సాధన కోసం ఫిబ్రవరి 12న



జరగనున్న సమ్మెను ఆశావర్కర్లందరూ జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ బాపట్ల పట్టణ కార్యదర్శి కే. శరత్ బాబు, ఆశావర్కర్స్ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కేశవ స్వామికి తులసి దళార్చన



రాయల్ జర్నలిజం (వేమూరు), జనవరి 29: మండలంలోని జంపని గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ చెన్నకేశవ స్వామి వారి దేవస్థానంలో భీష్మ ఏకాదశి పర్వదినం పురస్కరించుకుని గురువారం వార్షిక తులసి దళార్చన కార్యక్రమం నిర్వహించారు. ఉదయం సుప్రభాత సేవ అనంతరం విశేష అర్చన జరిపి స్వామివారికి విష్ణు సహస్రనామాలు అష్టోత్తర శతనామాలతో తులసి దళార్చన చేశారు. శంకు చక్ర నామాలతో విశేషంగా అలంకరించారు. తిరుమల తిరుపతి దేవస్థానం దాస సాహిత్య ప్రాజెక్ట్ భజన సంఘాల వారు విష్ణు సహస్రనామ స్తోత్రం, లక్ష్మీ అష్టోత్తర శతనామ స్తోత్రం, హనుమాన్ చాలీసా, పారాయణ నిర్వహించి భజన కీర్తనలు ఆలపించారు. అర్చకులు శ్రీనివాసమూర్తి భీష్మ ఏకాదశి విశిష్టతను భక్తులకు వివరించారు. గవిని గణేష్ నాగరాణి దంపతులు, గాదంశెట్టి వెంకట బదరి సూర్యనారాయణ లలిత దంపతులు ఎనగందల జోత్స్న లు ప్రధాన పూజాకర్తలుగా వ్యవహరించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని వారి గోత్రనామాలతో పూజలు జరిపించారు.

# సిసి రోడ్డుకు శంకుస్థాపన



రాయల్ జర్నలిజం (పర్చూరు), జనవరి 29:మండల పరిధిలోని గన్నవరం గ్రామంలో నూతనంగా నిర్మించనున్న సిమెంట్ రోడ్డు కు గురువారం మండల టిడిపి అధ్యక్షులు నల్లపనేని రంగయ్య చౌదరి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సహకారంతో సిమెంట్ రోడ్లు దాదాపు 90 శాతం పూర్తి అయ్యాయని, గన్నవరం గ్రామంలో మెయిన్ బజార్లతోపాటు గ్రామంలో చిన్నచిన్న రోడ్లు కూడా సిమెంట్ రోడ్లు వేయడం జరిగిందని తెలిపారు. గ్రామంలో దాదాపు 98 శాతం రోడ్లు పూర్తయినాయని, ఆ మిగిలిన రెండు శాతం కూడా పూర్తి చేయడం జరుగుతుందని చెప్పారు . కొల్లా నాగేశ్వరరావు ఇంటి వద్ద నుండి చిమట వారి పాలెం వెళ్లే దారిలో సుమారు 100 మీటర్లు రోడ్డుకు శంకుస్థాపన జరిగిందని మిగిలిన రెండు రోడ్లు కూడా వెనువెంటనే పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు . ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సిహెచ్ లక్ష్మీనారాయణమ్మ, ఎంపీటీసీ గొట్టిపాటి సతీష్ కుమార్, గ్రామ సర్పంచి పల్లె పోగు అన్నమ్మ, దూళిపాళ్ల సుబ్బారావు, దూళిపాళ్ల శ్రీనివాసరావు, దూళిపాల కుమారస్వామి, సోమేపల్లి బాబు, సోమేపల్లి సుభాష్ చంద్రబోస్, చెన్నుపాటి బసవరాములు, పఠాన్ వలీ ఖాన్, కొల్లా వినోద్ బాబు, చుండి సాంబయ్య, సోమేపల్లి శ్రీధర్, కొల్లా పిచ్చయ్య, చెరుకూరి సురేంద్ర, కొండ్రగుంట తిరుపతయ్య, నర్రా పెద్ద శివయ్య,పల్లె పోగు పోతురాజు, కాకాని ఏసోబు, అధికారులు గ్రామ కార్యదర్శి ప్రభాకర్, డిజిటల్ అసిస్టెంట్ రబ్బాని, వెల్ఫేర్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదంలో గాయపడిన కార్పెంటర్‌కు ఆర్థిక సాయం



రాయల్ జర్నలిజం (వేటపాలెం), జనవరి 29:
వేటపాలెం కార్పెంటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన కార్పెంటర్ సాతా శ్రీనుకు గురువారం రూ. 17వేలు ఆర్థిక సహాయం అందజేశారు. పలువురు కార్పెంటర్లు అతనిని కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా సీనియర్ కార్పెంటర్ సోమన హనుమంతరావు మాట్లాడుతూ ప్రమాదంలో రెండు కాళ్లు విరిగి పూర్తి విశ్రాంతిలో ఉన్న శ్రీను కుటుంబం ఆర్థిక పరిస్థితులు తెలిసి వేటపాలెంలోని కార్పెంటర్స్ అందరూ స్పందించి ఆర్థిక సహాయం చేయటం కార్పెంటర్ల ఐకమత్యానికి నిదర్శనం అన్నారు. భవిష్యత్తులో ఎటువంటి సమస్యలు ఎదురైనా సమిష్టిగా ఎదుర్కొని వృత్తి సమస్యలను పరిష్కరించేందుకు కలిసి రావాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కార్పెంటర్లు గాదె శ్రీను, ఎన్. భగవాన్ రెడ్డి, జి. సుభాని, కోనేటి రజనీకాంత్, పసుపులేటి ప్రసాద్, షేక్ సుభాని తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలి



రాయల్ జర్నలిజం (వేటపాలెం), జనవరి 29:
ప్రజల సమస్యలను పెండింగ్‌లో ఉంచవద్దని, వెంటనే అధికారులు పరిష్కరించాలి చీరాల ఆర్డీవో టి. చంద్రశేఖర్ ఆదేశించారు. మండల పరిషత్ కార్యాలయ సమావేశపు హాలులో ఆర్డీవో గురువారం మండలంలోని అన్ని శాఖల ఆధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. కార్యక్రమంలో తహసిల్దార్ గీతారాణి, డిప్యూటీ ఎంపీడీవో వెంకటేశ్వరరావు, హెల్త్, బీసీ వెల్ఫేర్, హౌసింగ్, అగ్రికల్చర్, పలు శాఖల అధికారులు, పంచాయతీ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎకరం వరికుప్ప దగ్ధం



రాయల్ జర్నలిజం (భట్టిప్రోలు), జనవరి 29:
గుర్తు తెలియని వ్యక్తులు వరి కుప్పకు నిప్పంటించి దగ్ధం చేసిన సంఘటన భట్టిప్రోలు మండలం అద్దె పల్లి గ్రామంలో చోటుచేసుకుంది. బాధితుడు డొక్కు శివయ్య తెలిపిన వివరాల ప్రకారంభట్టిప్రోలు మండలం అద్దె పల్లి గ్రామానికి చెందిన ఎకరం పొలంలో వరి సాగు చేసి కుప్పగా వేసిన వరి కుప్పను గుర్తు తెలియని వ్యక్తులు దగ్ధం చేశారన్నారు. తెల్లవారుజామున గుర్తుతెలియని వ్యక్తులు తన ఎకరం వరికుప్పకు నిప్పంటించగా చూసి వెళ్లే సమయానికి పూర్తిగా దగ్ధమైందని తెలిపారు. సంఘటన స్థలాన్ని భట్టిప్రోలు ఎస్సై ఎం శివయ్య రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా, భట్టిప్రోలు మండల వైస్ ఎంపీపీ ఎడ్ల జయ సీలరావు, డొక్కు శ్రీనివాసరావు, ఖమ్మం సుధీర్, డొక్కు వెంకటేశ్వరరావు తదిత రైతులు వరికుప్పల సందర్శించారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదును పురస్కరించుకుని ఎస్ఐ శివయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# చరవాణిలో మాట్లాడుతూ వాహనాలను నడపడం ప్రమాదకరం

## వాహన తనిఖీ అధికారిణి ప్రసన్న కుమారి




రాయల్ జర్నలిజం (బాపట్ల), జనవరి 29:
ప్రతి ఒక్కరు రోడ్డు రూల్స్ పాటిస్తేనే ప్రమాదాల నివారణ సాధ్యమౌతుందని మోటారు వాహనముల తనిఖీ అధికారిణి ఎన్.ప్రసన్న కుమారి అన్నారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలలో భాగంగా జిల్లా రవాణా శాఖ అధికారి టి.కె.పరంధామ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు రహదారి భద్రత పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసన్న కుమారి మాట్లాడుతూ విద్యార్థులు రోడ్డు ప్రమాదాల పట్ల అవగాహన కలిగి ఉండాలని, ప్రతి ఒక్కరు రోడ్డు రూల్స్ పాటించినప్పుడే ప్రమాదాల నివారణ పూర్తిగా సాధ్యమవుతుందని అన్నారు. యువత ఎక్కువగా ప్రమాదాలకు గురవుతున్నారని, రోడ్డు రూల్స్ పాటించక పోవడమే దీనికి కారణమని తెలిపారు. విద్యార్థులు యాక్సిడెంట్స్ బారిన పడితే మంచి భవిష్యత్తు ను కోల్పోతారని, ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. 18 సంవత్సరాల నిండి వారు డ్రైవింగ్ లైసెన్స్ పొందే వరకు వాహనాలను నడపవద్దని ఆమే విద్యార్థులను కోరారు. అనంతరం సైకాలజిస్ట్ శ్రీమన్నారాయణ మాట్లాడుతూ మోటార్ సైకిల్ నడిపే ప్రతి ఒక్కరు విధిగా హెల్మెట్ ధరించాలని అన్నారు. చరవాణి మాట్లాడుతూ వాహనాలను నడపడం ప్రమాదకరమని విద్యార్థులకు తెలిపారు. ఈ సమావేశంలో మెడికల్ ఆఫీసర్ ఎ.నరేంద్ర కుమార్ ఫస్ట్ ఎయిడ్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బి. కిషోర్ బాబు, బాపట్ల ఇంజనీరింగ్ కాలేజ్ ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ డి. నిరంజన్ బాబు ఇంజనీరింగ్ కళాశాల సిబ్బంది, అధిక సంఖ్యలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

RNI : APBIL/2023/86665
రాయల్ జర్నలిజం
నిజానికి రాయల్ స్వరం
ద్వి భాషా దినపత్రిక
ROYAL JOURNALISM

# తూర్పు పిన్ని బోయిన వారిపాలెంలో పశు ఆరోగ్య శిబిరం

రాయల్ జర్నలిజం (బాపట్ల) జనవరి 29 : పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 19వ తేదీ నుంచి 31వ తేదీ వరకు నిర్వహిస్తున్న పశు ఆరోగ్య శిబిరాలలో భాగంగా బుధవారం తూర్పు పిన్ని బోయిన వారిపాలెం గ్రామంలో పశు ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డా. వి. శ్రీనివాసరావు మాట్లాడుతూ, పశు సంవర్ధక శాఖ ద్వారా అమలులో ఉన్న వివిధ పథకాలు, కార్యక్రమాలపై రైతు సోదరులకు అవగాహన కల్పించారు. పశు కిసాన్ క్రెడిట్ కార్డు, పశు భీమా పథకం, లింగ నిర్ధారణ వీర్యం (ఆడ దూడలు మాత్రమే పుట్టే సెమెన్) వంటి పథకాల ప్రాముఖ్యతను వివరించారు. డా. బి. వేణుగోపాల్ మాట్లాడుతూ, ఉచిత నట్టల నివారణ కార్యక్రమం, పశు గ్రాసాల పెంపకం, వాటి ఉపయోగాలపై వివరించారు. పశు భీమా పథకం రైతులకు ఎంతో ఉపయోగకరమని, ప్రతి రైతు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం పశు ఆరోగ్యంపై అవగాహన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ శిబిరంలో మొత్తం 120కిపైగా గేదెలు, దూడలకు ఉచిత నట్టల నివారణ చికిత్సలు అందించగా, 35కిపైగా గేదెలకు పునరుత్పత్తి



సంబంధిత పరీక్షలు నిర్వహించారు. అలాగే 15కిపైగా గర్భ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ ఉపాధ్యక్షులు ఎం. రమేష్, మాజీ సర్పంచ్ జి. వెంకట నారాయణ, బాపట్ల జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డా. బి. వేణుగోపాల్, ఎడి ఎవిహెచ్ బాపట్ల డా. వి. శ్రీనివాసరావు, జమ్ములపాలెం పశు వైద్యశాల పశు వైద్యాధికారి డా. సాహిత్య, కె. కుమారి (జేవీఓ -- కెబిపాలెం గ్రామీణ పశు వైద్యశాల), ఎల్.ఎ. చ. బెనర్జీ, ఏహెచ్ఏ సంధ్యారాణి, కృష్ణకాంత్, గోపాల మిత్ర ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# నేతన్నల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

## ఏప్రిల్ 1 నుంచి చేనేతలకు ఉచిత విద్యుత్: నాలుగు లక్షల కుటుంబాలకు లబ్ధి:ఎమ్మెల్యే ఏలూరి

రాయల్ జర్నలిజం (పర్చూరు), జనవరి 29: రాష్ట్రంలో చేనేత వృత్తిపై ఆధారపడి జీవనం సాగిస్తున్న నేతన్నల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు. చేనేత రంగాన్ని ఆదుకునే దిశగా ఏప్రిల్ 1 నుంచి మగ్గాలకు ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ పథకం కింద హ్యాండ్లూమ్ (చేనేత మగ్గం)లకు నెలకు 200 యూనిట్లు, పవర్‌లూమ్ (మర మగ్గాలు)లకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించనున్నారు. ఈ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 4 లక్షల మంది నేతన్నల కుటుంబాలకు ప్రత్యక్షంగా లబ్ధి చేకూరనుందన్నారు. విద్యుత్ చార్జీలు భారంగా మారడంతో గత కొన్నేళ్లుగా చేనేత రంగం తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొందని ఎమ్మెల్యే ఏలూరి అన్నారు. ఆ పరిస్థితిని



మార్చి, నేతన్నలకు ఆర్థిక భరోసా కల్పించేందుకే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఈ పథకం అమలుతో ప్రభుత్వంపై ఏడాదికి సుమారు రూ.85 కోట్ల మేర ఆర్థిక భారం పడినా, నేతన్నల భవిష్యత్తు దృష్ట్యా ఆ భారాన్ని భరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అదేవిధంగా, నేతన్నలకు సామాజిక భద్రత కల్పించే దిశగా 50 ఏళ్ల వయసు నుంచే నెలకు రూ.4 వేల పెన్షన్ అందిస్తున్నామని గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి చేనేత కార్మికుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. నేతన్నల జీవితాల్లో ఆశాభావం నింపేలా తీసుకున్న ఈ నిర్ణయం చేనేత రంగానికి నూతన ఉత్సాహం తీసుకువస్తుందని అన్నారు. రానున్న రోజుల్లో కూడా చేనేత రంగ అభివృద్ధి, నేతన్నల సంక్షేమం కోసం ప్రభుత్వం మరిన్ని చర్యలు చేపట్టనున్నట్లు ఆయన స్పష్టం చేశారు.

# గర్ల్స్ హైస్కూల్‌లో ప్రతిభకు రెక్కలు: ఆమ్నిస్ఫైర్ స్పీకర్ విరాళం



రాయల్ జర్నలిజం (వేటపాలెం), జనవరి 29: స్థానిక జిల్లా పరిషత్ గర్ల్స్ హైస్కూల్‌లో విద్యార్థినుల ప్రతిభను ప్రోత్సహించే అరుదైన కార్యక్రమం జరిగింది. పరణం అంజన్ కుమార్ పాఠశాలకు రూ. 21000 విలువచేసే మైక్ సెట్ గురువారం విరాళంగా అందజేసి తన సామాజిక బాధ్యతను చాటుకున్నారు. పాఠశాల కార్యకలాపాలకు ఇది ఎంతో ఉపయోగపడుతుందని ఉపాధ్యాయ బృందం పేర్కొంటూ ఆయనను ఘనంగా సత్కరించింది. ఈ సందర్భంగా అంజన్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న బాలికలే భవిష్యత్‌లో సమాజానికి బలమైన ఆధారమని అన్నారు వారి ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. ఈ క్రమంలో ప్రతి సంవత్సరం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పదో తరగతిలో మొదటి మూడు స్థానాలు సాధించిన విద్యార్థినులకు వరుసగా రూ.9,999, రూ.7,999, రూ.5,999 నగదు పురస్కారాలను అందజేస్తానని ప్రకటించారు. ఈ పురస్కారాలను తన తల్లిదండ్రులు పరణం బాలాజీ రావు నాయుడు, సావిత్రి దేవి పేరుమీద తన జీవితకాలం కొనసాగిస్తానని హామీ ఇవ్వడం కార్యక్రమానికే ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది ఇది ఒక్క రోజు సహాయం కాదని తరతరాలకు స్ఫూర్తినిచ్చే ప్రయ త్నమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం విద్యార్థినుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచడంతో పాటు చదువులో పోటీ భావనను పెంపొందిస్తుందని ఉపాధ్యాయులు అభిప్రా యపడ్డారు సమాజంలోని దాతలు ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలతో ముందుకు రావాలని వారు కోరారు. అనంతరం దాతను పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానో పాధ్యాయులు దేవరకొండ సరోజిని , నీలిమ, పురుషో త్తం, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# బాల్యవివాహాల నియంత్రణకు కృషి చేయాలి




**రాయల్ జర్నలిజం (చెరుకుపల్లి),జనవరి 29:** బాల్యవివాహాల నియంత్రణే లక్ష్యంగా బాల్య వివాహ ముక్తభారత్ కార్యక్రమంలో భాగంగా చెరుకుపల్లి మండలం గుళ్లపల్లి గ్రామంలోని మక్కా మసీదు నందు గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు అంగన్వాడి వర్కర్ శిరీష తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతదేశాన్ని బాల్య వివాహాలు లేని దేశంగా మార్చడం కోసం కేంద్ర ప్రభుత్వం 2024 నవంబర్ లో బాల్య వివాహ ముక్తభారత్ అభియాన్ కార్యక్రమం ప్రారంభించిందని, బాలికల సాధికారత ద్వారా వికసిత భారత్ అభివృద్ధి చెందిన భారతదేశం లక్ష్యాన్ని సాధించడం లక్ష్యంగా పెట్టుకుందని ఆమె అన్నారు. 18 ఏళ్లలోపు బాలికలకు, 21 ఏళ్లలోపు బాలురకు వివాహాలు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, ఈ అవగాహన కార్యక్రమంలో అవగాహన కల్పించినట్లు ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్లు సక్కుబాయి, షహనాజ్, నాగరాజకుమారి, సుధా లక్ష్మి, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# నట్టల నివారణకు పశువులకు మందు పంపిణీ



**రాయల్ జర్నలిజం (బాపట్ల), జనవరి 29:** బాపట్ల మండలం మద్దిబోయినవారిపాలెం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం నందు వివిధ పథకాలు పశు బీమా లింగ నిర్ధారణ వీర్యం గొర్రెలకు మేకలకు మెట్టల నివారణ మందులు పశువులకు నట్టల నివారణ మందులు హరిత గోపాల మినీ గోశాలం వంటి కార్యక్రమాల పథకాల గురించి పాడి రైతులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పశువైద్య శిబిరం నిర్వహించి పరీక్షలు నిర్వహించి గేదలకు వైద్యం 66 గొర్రెలు మరియు మేకలకు మెట్ల నివారణ మందులు, రైతులకు అందజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా పశు వైద్య అధికారి డాక్టర్ బి వేణుగోపాల్, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ వి శ్రీనివాసరావు, డాక్టర్ ఎం కిరణ్, మండల పశువైద్యాధికారి కంకటపాలెం హేమావతి, వెటర్నరీ లైట్ స్టాక్ ఆఫీసర్ నాగరాజు, వెటర్నరీ అసిస్టెంట్ లు హెచ్ భాను, భవాని, నీలిమ, మౌనిక, భాగ్యలక్ష్మి, గోపాలమిత్ర వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# గుంటూరులో ఘనంగా వెటరన్స్ డే వేడుకలు



రాయల్ జర్నలిజం (గుంటూరు) జనవరి 29: ఆంధ్రప్రదేశ్ సైనిక్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఉమ్మడి గుంటూరు జిల్లా సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీమతి గుణ షీలా నేతృత్వంలో గుంటూరు ఎన్‌జీఓస్ భవనంలో వెటరన్స్ డే వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి గుంటూరు జిల్లా కలెక్టర్ శ్రీమతి అన్సారియా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాంద్ర సాంబశివరావును స్టేట్ సైనిక్ వెల్ఫేర్ డైరెక్టర్ బ్రిగేడియర్ వి. వెంకట రెడ్డి మెమెంటోతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ శ్రీమతి అన్సారియా మాట్లాడుతూ, దేశ సేవలో వీరమరణం పొందిన సైనికుల కుటుంబాలకు చెందిన వీరమాతలు, వీరనారీలను దుశ్శాలువాలు మరియు మెమెంటోలతో సన్మానించారు. దేశ సేవలో త్యాగాలు చేసిన మాజీ సైనికులను గౌరవించుకోవడం తన అదృష్టమని పేర్కొంటూ, మాజీ సైనికులందరికీ వెటరన్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. స్టేట్ సైనిక్ వెల్ఫేర్ డైరెక్టర్ బ్రిగేడియర్ వి. వెంకట రెడ్డి మరియు జిల్లా సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీమతి గుణ షీలా మాట్లాడుతూ, సైనిక్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ద్వారా మాజీ సైనికులు మరియు వారి కుటుంబ సభ్యులకు అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై వివరించారు.మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాంద్ర సాంబశివరావు మాట్లాడుతూ, వెటరన్స్ డేను ఇంత ఘనంగా నిర్వహించి, మాజీ సైనికులు మరియు వారి కుటుంబ సభ్యులను సన్మానించినందుకు సైనిక్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ అధికారులకు మాజీ సైనికుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.పి.ఆర్.ఎం.ఎస్.ఎస్ఎస్ ఫౌండర్ కె. గోవిందరావు, స్టేట్ కమిటీ న్యాయ సలహాదారు నారాయణం కమల్ కుమార్, గౌరవ సలహాదారు సుంకర శేషగిరి రావు, బాపట్ల, తెనాలి, గుంటూరు, మంగళగిరి, పల్నాడు, నర్సరావుపేట, రేపల్లె, చీరాల తదితర ప్రాంతాల మాజీ సైనిక సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు, సీనియర్ మాజీ సైనికులు మరియు ఉమ్మడి గుంటూరు జిల్లా నుంచి భారీ సంఖ్యలో మాజీ సైనికులు పాల్గొన్నారు.



# హామీల అమలు కోరుతూ ఎస్టీయు దశల వారి పోరాటం



రాయల్ జర్నలిజం (చీరాల ), జనవరి 29: ఉపాధ్యాయుల, ఉద్యోగుల పిఆర్సి కమిటీ ఏర్పాటు, ఐఆర్ మంజూరు, బకాయిల చెల్లింపు తదితర మేనిఫెస్టో హామీల అమలు కోరుతూ ఎస్టియు దశలవారీ పోరాటం నిర్వహిస్తుందని ఎస్టియు చీరాల డివిజన్ ప్రతినిధులు ప్రభాకర్ రావు, ఏసురత్నం అన్నారు. చీరాల ఎంప్లాయిస్ యూనియన్ ఆఫీసులో పోరాటాల కరపత్రాన్ని గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రావు, ఏసురత్నం మాట్లాడుతూ ఈనెల 30న మండల తాసిల్దార్లకు వినతిపత్రం, ఫిబ్రవరి 10న జిల్లా కలెక్టరేట్ల దగ్గర ధర్నాలు, ఫిబ్రవరి 25న చలో విజయవాడ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమంలో ఎస్ టి యు చీరాల ప్రతినిధులు టి. వెంకటేశ్వర్లు, కె. సుబ్బారావు, రాజ్ కుమార్, జీవీ. సుబ్బారెడ్డి, పి. సుబ్బారావు, సిహెచ్. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# సిట్ ఎదుట హాజరుపై తేల్చుకోని కేసీఆర్ !



**హైదరాబాద్**

ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ విచారణకు హాజరవుతారా లేదా అన్నది ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ఆయన వయస్సు దృష్ట్యా పోలీస్ స్టేషన్‌కు పిలవకుండా, బంజారాహిల్స్‌లోని నందినగర్ నివాసంలోనే విచారించేందుకు పోలీసులు ప్రాథమికంగా భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే నోటీసులు అందడంతో, సిట్ అధికారులు కేసీఆర్ ఇంటికి వచ్చే అవకాశాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి. అయితే, ఈ విచారణకు కేసీఆర్ స్వయంగా సహకరిస్తారా లేక న్యాయ నిపుణుల సలహాతో మరో నిర్ణయం తీసుకుంటారా అనేది ఇంకా క్లారిటీ లేదు.సిట్ నోటీసులు వస్తాయని బీఆర్ఎస్ అగ్రనేతలకు ముందే స్పష్టత ఉండటంతో, దీనిని ఎదుర్కోవడానికి ఒక పటిష్టమైన కార్యాచరణను ఇప్పటికే సిద్ధం చేసుకున్నట్లు తెలుస్తోంది. మున్సిపల్ ఎన్నికల వేళ సింగరేణి బొగ్గు కుంభకోణం వంటి ఇతర వివాదాలు చర్చకు రాకుండా, ప్రభుత్వం కావాలనే ఈ అంశాన్ని తెరపైకి తెచ్చిందని బీఆర్ఎస్ భావిస్తోంది. అందుకే, ఈ చర్చను ప్రజల్లో సానుభూతిగా మార్చుకునేందుకు ప్లాన్ బిని అమలు చేసే ఆలోచనలో పార్టీ నాయకత్వం ఉన్నట్లుగా కనిపిస్తోంది. విచారణను ఎదుర్కోవడం ద్వారా తాము క్లీన్‌గా ఉన్నామని నిరూపించుకోవాలా, లేక ప్రభుత్వ తీరును ఎండగట్టాలా అన్న దానిపై మల్లగుల్లాలు పడుతున్నారు.ప్రస్తుతం మున్సిపల్ ఎన్నికల ప్రచారం ఊపందుకుంటున్న తరుణంలో, సిట్ విచారణకు మరికొంత సమయం కావాలని కేసీఆర్ కోరే అవకాశం ఉందని రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. విచారణకు హాజరైతే చర్చ అంతా ఫోన్ ట్యాపింగ్ చుట్టూనే తిరుగుతుందని, అది ఎన్నికల్లో పార్టీకి ఇబ్బందిగా మారుతుందని కొందరు నేతలు అభిప్రాయపడుతున్నారు. అందుకే, అనారోగ్యం లేదా ఇతర కారణాలతో విచారణను వాయిదా వేయించి, చర్చను మరోవైపుకు మళ్లించే వ్యూహాన్ని బీఆర్ఎస్ అధినాయకత్వం పరిశీలిస్తున్నట్లు సమాచారం. విచారణ ప్రదేశాన్ని నిర్ణయించుకోవాలని సిట్ కేసీఆర్‌కు చెప్పినందున ఆయన.. సమాధానం ఇచ్చినప్పుడు క్లారిటీ రానుంది.

# ఇంటర్ విద్యార్థులకు సర్కార్ కానుక.. ఇకపై అవన్నీ ఉచితంగా ఇస్తారు.. కాలేజీలో చేరగానే

హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం ఇంటర్ విద్యార్థులకు ఉచితంగా వెల్‌కమ్ కిట్లు అందించనుంది. వచ్చే విద్యా సంవత్సరం నుంచి యూనిఫామ్, నోట్ బుక్స్, పాఠ్యపుస్తకాలతో కూడిన ఈ కిట్లను కాలేజీలు ప్రారంభమైన తొలి రోజే అందజేస్తారు. ప్రభుత్వ కళాశాలల్లో అడ్మిషన్లు పెంచడం, కార్పొరేట్ స్థాయి విద్యను అందించడం దీని లక్ష్యం. అలానే ఇకపై పది పరీక్షలు పూర్తి అయిన వెంటనే ఇంటర్ క్లాసులు ప్రారంభిస్తారు. అలానే పోటీ పరీక్షలకు శిక్షణ కూడా అందిస్తున్నారు.తెలంగాణ ప్రభుత్వం విద్యారంగంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టింది. రాష్ట్రంలోని పేద, సామాన్యులకు కార్పొరేట్ స్థాయి నాణ్యమైన విద్యను అందించేందుకు గాను ప్రభుత్వం అనేక సంస్కరణలు అమలు చేస్తోంది. ఈ క్రమంలో ప్రతి నియోజకవర్గంలో ఒక ఇంటిగ్రేటెడ్ యంగ్ ఇండియా స్కూల్ ఏర్పాటు చేసే ప్రయత్నాల్లో ఉంది. అలానే విద్యార్థుల చదువు వారి తల్లిదండ్రులపై భారం కాకుండా చూసేందుకు గాను వారికి స్కూల్ యూనిఫామ్, బ్యాగ్, బుక్స్, షూస్, హాస్టల్ విద్యార్థులకైతే కాస్మెటిక్ ఛార్జీల కింద ప్రత్యేకంగా నగదు ఇవ్వడమే కాక.. విద్యార్థులకు పోషకాహారం కూడా అందిస్తోంది. ఈ క్రమంలో తాజాగా తెలంగాణ సర్కార్ మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఇంటర్ విద్యార్థులకు కూడా వెల్‌కమ్ కిట్లు ఇవ్వనుంది.రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో అడ్మిషన్లు పెంచేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఇంటర్ విద్యార్థులకు ఉచితంగా యూనిఫామ్, నోట్ బుక్స్, పాఠ్యపుస్తకాలతో కూడిన 'వెల్కమ్ కిట్' అందించనుంది. కాలేజీలు ప్రారంభమైన తొలి రోజే ఈ కిట్లను విద్యార్థులకు అందజేయాలని సర్కార్ నిర్ణయించింది. ఆ దిశగా ఇంటర్మీడియెట్ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. కార్పొరేట్ కాలేజీలకు ధీటుగా ప్రభుత్వ కళాశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు కల్పించి, పేద విద్యార్థులను ఆదుకోవడమే ఈ నిర్ణయం వెనుక ముఖ్య ఉద్దేశ్యం.ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 430 ప్రభుత్వ జూనియర్ కాలేజీలు ఉన్నాయి. వీటిలో సుమారు 1.72 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. ఈ ఏడాది ఫస్టియర్‌లో కొత్తగా 91 వేల మంది చేరారు. వచ్చే విద్యా సంవత్సరంలో ఈ సంఖ్యను గణనీయంగా పెంచాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. వచ్చే ఏడాది ఫస్టియర్ అడ్మిషన్లను 1.20 లక్షలకు చేర్చాలని ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఫిజిక్స్ వాలా, ఎడ్ టెక్ వంటి సంస్థల సహకారంతో విద్యార్థులకు జేఈఈ, నీట్, ఎప్‌సెట్, క్లాట్ వంటి పోటీ పరీక్షలకు శిక్షణ



కూడా అందిస్తున్నారు.విద్యార్థులకు ప్రభుత్వం ఇచ్చే ఈ వెల్‌కమ్ కిట్‌లో 4 రకాల వస్తువులు ఉంటాయి. తెలుగు అకాడమీకి చెందిన పాఠ్యపుస్తకాలతో పాటు నోట్ బుక్స్, ఒక జత యూనిఫామ్, సబ్జెక్టుల ప్రాక్టీస్ కోసం వర్క్ బుక్ ఈ కిట్‌లో భాగంగా ఉంటాయి. విద్యార్థులు అడ్మిషన్ తీసుకుని కాలేజీకి వచ్చిన మొదటి రోజే వీటిని అందజేస్తారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులందరికీ ఒకే రకమైన యూనిఫామ్‌ను అందించాలని ఇంటర్మీడియెట్ కమిషనరేట్ అధికారులు నిర్ణయించారు. ఈ విధానం వల్ల తొలిసారి ఇంటర్ విద్యార్థులకు యూనిఫామ్ అమలులోకి రాబోతుంది.ఇకపై ప్రతి ఏటా ఇంటర్ విద్యా సంవత్సరాన్ని ముందుగానే ప్రారంభించేందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఐసీఎస్ఈ, సీబీఎస్ఈ తరహాలో పదో తరగతి పరీక్షలు పూర్తయిన 15 రోజుల్లోనే తరగతులు ప్రారంభించాలని కమిషనరేట్ యోచి స్తోంది. దీనికి సంబంధించిన ప్రతిపాదనలను ఇంటర్మీడియెట్ కమిషనర్ ఇప్పటికే ప్రభుత్వానికి పంపినట్లు తెలిపారు.సాధారణంగా రాష్ట్రంలో ఇప్పటి వరకు పదో తరగతి ఫలితాలు వచ్చాక జూన్‌లో ఇంటర్ తరగతులు మొదలవుతాయి. కానీ ఇకపై ఈ ఆలస్యం లేకుండా, పరీక్షలు పూర్తయిన వెంటనే తరగతులు ప్రారంభించడం వల్ల సిలబస్‌ను త్వరగా పూర్తి చేయవచ్చు. దీనివల్ల విద్యార్థులకు పోటీ పరీక్షలకు సిద్ధం కావడానికి ఎక్కువ సమయం దొరుకుతుందని అధికారులు భావిస్తున్నారు.

# అలా ఉంటే భవనాలు సీజ్...



హైదరాబాద్: హైదరాబాద్‌లో పెరుగుతున్న అగ్ని ప్రమాదాలపై హైడ్రా దృష్టి సారించింది. వ్యాపారుల నిర్లక్ష్యం, సెల్లార్ల దుర్వినియోగంపై కమిషనర్ ఏవీ రంగనాథ్ తీవ్రంగా స్పందించారు. నిబంధనలు పాటించని భవనాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయాలని, సెల్లార్లను పార్కింగ్‌కు మాత్రమే పరిమితం చేయాలని ఆదేశించారు. ప్రజలు కూడా అగ్ని ప్రమాద ముప్పు పొంచి ఉన్న ప్రాంతాలను గుర్తించి సమాచారం అందించాలని కోరారు.హైదరాబాద్ మహానగరంలో చోటుచేసుకుంటున్న అగ్ని ప్రమాదాలు ప్రాణ, ఆస్తి నష్టాన్ని మిగుల్చుతున్నాయి. వ్యాపారులు నిర్లక్ష్యంగా వ్యవహరించటం వల్ల ఈ ప్రమాదాలు జరుగుతున్నాయి. దీంతో నష్ట నివారణ చర్యలు చేపట్టేందుకు 'హైడ్రా' రంగంలోకి దిగింది. నగరంలోని వాణిజ్య భవనాలు, వ్యాపార సముదాయాల్లో అగ్నిమాపక నిబంధనల అమలును పర్యవేక్షించేందుకు తనిఖీలకు శ్రీకారం చుట్టింది. అగ్ని ప్రమాదాల నివారణే లక్ష్యంగా, రద్దీ ప్రాంతాల్లోని షాపింగ్ మాల్స్, గృహోపకరణాల విక్రయ కేంద్రాలు, వస్త్ర దుకాణాల్లో నేటి నుంచే ప్రత్యేక తనిఖీలు చేపట్టాలని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ అధికారులను ఆదేశించారు.ఇటీవల నాంపల్లిలో జరిగిన అగ్ని ప్రమాదంపై క్షేత్రస్థాయి సమీక్ష నిర్వహించిన కమిషనర్.. అక్కడ సెల్లార్ల దుర్వినియోగమే భారీ ప్రాణ నష్టానికి కారణమైందని గుర్తించారు. పార్కింగ్ కోసం కేటాయించిన సెల్లార్లలో గృహోపకరణాలు, ఫర్నీచర్ వంటి మండే స్వభావం ఉన్న వస్తువులను నిల్వ ఉంచడం వల్లే ప్రమాద తీవ్రత పెరిగిందని ఆయన గుర్తించారు. అందుకే, ఇకపై నగరంలోని అన్ని వ్యాపార సంస్థలు తమ సెల్లార్లను వెంటనే ఖాళీ చేసి, వాటిని కేవలం వాహనాల పార్కింగ్‌కు మాత్రమే కేటాయించాలని స్పష్టం చేశారు. ఒకవేళ తనిఖీల్లో సెల్లార్లను గోదాములుగా వాడుతున్నట్లు తేలితే, ఏమాత్రం ఉపేక్షించకుండా సదరు భవనాలకు తాళం వేస్తామని హెచ్చరించారు.బుద్ధభవన్‌లో జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో కమిషనర్ పలు కీలక సూచనలు చేశారు. అగ్నిమాపక భద్రతా ప్రమాణాలు పాటించని భవనాలకు తక్షణమే విద్యుత్ సరఫరా నిలిపివేయాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. సదరు భవనం ప్రమాదకరమని ప్రజలకు తెలిసేలా భవనం ముందు బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. భవనాల్లో మెట్లు, కారిడార్లు, ఎమర్జెన్సీ ఎగ్జిట్ వద్ద ఎటువంటి అడ్డంకులు ఉండకూడదని, అగ్నిమాపక సిలిండర్లు, స్ప్రింక్లర్లు, నీటి ట్యాంకులు పని చేసే స్థితిలో ఉండాలని స్పష్టం చేశారు.నగరంలో గత ఏడాది సగటున నెలకు మూడు చొప్పున మొత్తం 36 ప్రమాదాలు జరగడంపై కమిషనర్ ఆందోళన వ్యక్తం చేశారు. అగ్ని ప్రమాద ముప్పు పొంచి ఉన్న ప్రాంతాలను గుర్తించడంలో ప్రజలు కూడా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. తప్పించుకునే దారి లేని కాంప్లెక్సులు లేదా నిబంధనలు అతిక్రమించిన గోదాముల వివరాలను 90001 13667 నంబర్‌కు ఫోటోలు, వీడియోలతో సహా వాట్సాప్ చేయాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచుతామని ఆయన హామీ ఇచ్చారు. జన సంచారం లేని ప్రాంతాల్లోనే గోదాములు ఉండాలని, నివాస ప్రాంతాల్లో మండే స్వభావం ఉన్న వస్తువుల నిల్వపై ఉక్కుపాదం మోపుతామని కమిషనర్ ఈ సందర్భంగా హెచ్చరించారు.

# విద్యార్థులు, ఉద్యోగులకు గుడ్‌న్యూస్.. ఆ జిల్లాలో సెలవు ప్రకటించిన కలెక్టర్

హైదరాబాద్: ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతర, మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతర వైభవంగా జరుగుతోంది. అమ్మవార్ల ఆగమనం, గద్దెలపై కొలువుదీరడం వంటి కీలక ఘట్టాల నేపథ్యంలో భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ములుగు జిల్లా కలెక్టర్ రేపు (శుక్రవారం) జిల్లావ్యాప్తంగా సెలవు ప్రకటించారు. ఆసియాలోనే అతిపెద్ద గిరిజన పండుగ, 'తెలంగాణ కుంభమేళా'గా ప్రసిద్ధి గాంచిన మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతర అత్యంత వైభవంగా జరుగుతోంది. జాతరలో అత్యంత కీలక ఘట్టాలైన అమ్మవార్ల ఆగమనం, గద్దెలపై కొలువుదీరడం వంటి కార్యక్రమాల నేపథ్యంలో భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ములుగు జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర కీలక నిర్ణయం తీసుకున్నారు. జాతర ప్రాముఖ్యతను గుర్తించి రేపు (శుక్రవారం) జిల్లావ్యాప్తంగా సెలవు ప్రకటిస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు.అజిత్ పవార్ విమాన ప్రమాదం: బ్లాక్ బాక్స్ దొరికేసింది.. ఇక ఆఖరి 11 నిమిషాల గుట్టు రట్టు కానుందా? జిల్లావ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు, స్థానిక సంస్థలకు ఈ సెలవు వర్తించనుంది. అయితే, అత్యవసర సేవా విభాగాలు, ట్రెజరీ కార్యాలయాలు మాత్రం యథావిధిగా పనిచేస్తాయి. ఈ స్థానిక సెలవుకు బదులుగా ఫిబ్రవరి 14న రెండో శనివారం జిల్లాలోని అన్ని కార్యాలయాలు,



పాఠశాలలు పనిదినంగా ఉంటాయని కలెక్టర్ స్పష్టం చేశారు. భక్తుల రక్షణ కోసం ముగ్గురు ఎస్పీల పర్యవేక్షణలో మూడంచెల పోలీసు భద్రతను ఏర్పాటు చేశామన్నారు. తాగునీరు, పారిశుధ్యం, వైద్యం వంటి సౌకర్యాల్లో ఎటువంటి లోటు రాకుండా జిల్లా యంత్రాంగం నిరంతరం పర్యవేక్షిస్తోందని చెప్పారు. వనదేవతలకు మొక్కులు చెల్లించుకునేందుకు వస్తున్న భక్తులకు జంపన్నవాగు వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. వనజాతరలో తొలిరోజైన బుధవారం మేడారం జనసంద్రమైంది. కన్నెపల్లి ఆలయం నుంచి సారలమ్మను గద్దెల ప్రాంగణానికి తీసుకొచ్చే క్రతువు అత్యంత భక్తిశ్రద్ధల మధ్య సాగింది. ఉదయం నుంచి ప్రధాన పూజారి కాక సారయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా.. గ్రామ ఆడపడుచులు రంగురంగుల ముగ్గులతో అమ్మవారికి స్వాగతం పలికారు. రాత్రి 7:40 గంటల ప్రాంతంలో సారలమ్మను ఆలయం నుంచి బయటకు తీసుకువస్తున్న సమయంలో భక్తుల జయజయధ్వానాలు మిన్నంటాయి. శివసత్తుల పూనకాలు, ఆదివాసీల కొమ్ముబూరల శబ్దాల మధ్య పూజారులు వెదురు బుట్టలో అమ్మవారిని ఉంచుకుని కన్నెపల్లి నుంచి బయల్దేరారు. జంపన్నవాగును దాటుకుంటూ వెళ్ళిన సారలమ్మను.. అప్పటికే అక్కడ సిద్ధంగా ఉన్న పగిడిద్దరాజు, గోవిందరాజులతో కలిపి అర్ధరాత్రి గద్దెలపై ప్రతిష్ఠించారు.జాతరలో ప్రధాన ఘట్టం ఇవాళ సాయంత్రం ఆవిష్కృతం కానుంది. సమ్మక్క అమ్మవారు చిలుకలగుట్ట నుంచి గద్దెకు చేరుకోనున్నారు. కుంకుమ భరిణె రూపంలో ఉన్న అమ్మవారిని తీసుకువచ్చే సమయంలో భారీ ఎత్తున భక్తులు తరలివచ్చే అవకాశం ఉంది. ఈ చారిత్రాత్మక ఘట్టాన్ని వీక్షించేందుకు తెలుగు రాష్ట్రాలతో పాటు పొరుగునున్న ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, ఒడిశా రాష్ట్రాల నుండి లక్షలాది మంది భక్తులు మేడారానికి చేరుకుంటున్నారు.

# మేడారం భక్తులకు శుభవార్త.. అక్కడి నుంచి అందరికీ ఉచిత బస్సులు.. మగవారికి కూడా ఫ్రీ జర్నీ

హైదరాబాద్: మేడారం మహాజాతర మొదలైంది. లక్షలాది భక్తులు అమ్మవార్లను దర్శించుకోవడానికి తరలి వస్తున్నారు. ఆర్టీసీ ప్రత్యేకంగా 4 వేల బస్సులను నడుపుతూ, మహిళలకు మహాలక్ష్మి పథకం కింద ఉచిత ప్రయాణం సౌకర్యాన్ని అమలు చేస్తోంది. అంతేకాదు, పస్రా నుంచి మేడారం వరకు భక్తులందరికీ ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తూ భారీ శుభవార్త చెప్పింది. ప్రైవేట్ వాహనాల్లో వచ్చేవారు చింతల్‌క్రాస్ వద్ద పార్కింగ్ చేసి ఉచిత బస్సుల్లో మేడారం చేరుకోవచ్చని ఆర్టీసీ అధికారులు ప్రకటించారు.మేడారం మహాజాతర ప్రారంభం అయ్యింది. బుధవారం నాడు సారలమ్మ కన్నెపల్లి నుంచి గద్దె వద్దకు చేరుకుంది. నేడు సారక్క రానుంది. అమ్మలను దర్శించుకునేందుకు లక్షల్లో భక్తులు తరలివస్తున్నారు. మేడారం జాతరకు వెళ్లే భక్తులకు ఇబ్బంది కలగకుండా చూడటం కోసం ఆర్టీసీ ఏకంగా 4 వేల ప్రత్యేక బస్సులను నడుపుతోంది. వీటిల్లో కూడా మహిళలకు మహాలక్ష్మి పథకం అమలులో ఉంటుందని ప్రకటించారు. దీంతో బస్సుల్లో రద్దీ విపరీతంగా ఉంటుంది. ఈ క్రమంలో మేడారం భక్తులకు ఆర్టీసీ భారీ శుభవార్త చెప్పింది. ఆ ప్రాంతం నుంచి మేడారం వరకు అందరికీ ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నట్లు ప్రకటించింది.మేడారం జాతర కు తరలివచ్చే భక్తులకు వరంగల్ ఆర్టీసీ అధికారులు శుభవార్త చెప్పారు. భక్తుల కోసం పస్రా నుంచి మేడారం వరకు ఆర్టీసీ ఉచిత బస్సులను అందుబాటులో ఉంచింది. ఈ క్రమంలో వరంగల్ ఆర్టీసీ అధికారులు కీలక ప్రకటన చేశారు. మేడారం జాతర కోసం ప్రైవేట్ వాహనాల్లో వచ్చిన భక్తులు.. తమ వెహికల్స్‌ని అక్కడే చింతల్ క్రాస్ వద్ద ఏర్పాటు చేసిన పార్కింగ్ ఏరియాల్లో నిలిపి.. అక్కడి నుంచి ఉచిత బస్సుల్లో మేడారం చేరుకోవచ్చని ప్రకటించారు. వీటిల్లో మహిళలు, పురుషులు అందరికీ ఉచితం అని తెలిపారు. ఇందుకోసం పస్రా వద్ద నుంచి 20 బస్సులను నడుపుతున్నట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు.అలానే మేడారం జాతర నేపథ్యంలో.. ఆర్టీసీ బస్సుల ద్వారా బుధవారం నాటికి సుమారు మూడు లక్షల మంది భక్తులను మేడారం చేర్చినట్లు ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్, డివిజన్ మేనేజర్ ఆపరేషన్స్ అధికారులు ప్రకటించారు. ఇదిలా ఉంటే మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర కోసం వరంగల్ ఆర్టీసీ విస్తృత ఏర్పాట్లు చేసింది. జనవరి 25 నుంచి ఫిబ్రవరి 1 వరకు 4000కు పైగా బస్సులను నడుపుతోంది.హన్మకొండ/వరంగల్ నుంచి పస్రా, ములుగు, తాడ్వాయి మీదుగా మేడారానికి బస్సులు ఉంటాయి. పస్రా నుంచి మేడారానికి ఉచిత బస్సులు అందుబాటులో ఉంటాయి. అలానే భక్తుల కోసం ప్రత్యేక "మేడారం విత్ ఆర్టీసీ" యాప్ అందుబాటులో ఉంది.మేడారం జాతర నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యంగా వరంగల్ రీజియన్ నుంచి 4,000 బస్సులు మేడారానికి నడుపుతున్నారు. పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహిళలకు మహాలక్ష్మి పథకం అమలు చేస్తున్నారు.





మేడారానికి వెళ్లే మార్గంలో పస్రా కీలకమైన జంక్షన్ కావడంతో.. ఇక్కడ నుండి ప్రత్యేక బస్సులను అందుబాటులో ఉంచారు. వీటిల్లో అందరికీ ఉచిత ప్రయాణం.అలానే ట్రాఫిక్ సమస్యల బాధ లేకుండా నేరుగా మేడారం చేరుకోవాలనుకునే వారి కోసం ప్రభుత్వం హెలికాప్టర్ సేవలు అందుబాటులో ఉంచింది. దీనిలో భాగంగా వరంగల్ నుండి మేడారానికి హెలికాప్టర్ సర్వీసులు ఉండగా.. వీటికి ఒక్కొక్కరికి రూ. 3,500 - రూ. 6,000 ధర నిర్ణయించారు.

# యాదగిరిగుట్ట ఆలయంలో వెండి, బంగారం డాలర్లు మాయం.. దొంగతనం చేసింది వారేనా..?

యాదగిరిగుట్ట: ఆలయంలో రూ.10 లక్షల విలువైన బంగారు, వెండి డాలర్లు మాయం కావడం కలకలం రేపుతోంది. ఆడిట్ తనిఖీల్లో లెక్కల్లో తేడా బయటపడటంతో అధికారులు అంతర్గత విచారణకు ఆదేశించారు. సిబ్బంది ప్రమేయంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. బాధ్యులపై కఠిన చర్యలు, క్రిమినల్ కేసులు నమోదు చేయాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు. ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో డాలర్ల మాయం వ్యవహారం తీవ్ర కలకలం రేపుతోంది. స్వామివారి దర్శనార్థం వచ్చే భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో కొనుగోలు చేసే వెండి, బంగారు డాలర్లు ఆలయ ఖజానా నుంచి గల్లంతవ్వడం ఆందోళన కలిగిస్తోంది. ఆలయ రికార్డుల క్రమబద్ధీకరణలో భాగంగా ఆడిట్ అధికారులు నిర్వహించిన తనిఖీల్లో ఈ అక్రమాలు వెలుగులోకి వచ్చినట్లు తెలిసింది. సాధారణంగా ఆలయానికి సంబంధించిన ప్రతి వస్తువును స్టాక్ రిజిస్టర్‌లో నమోదు చేస్తారు. ఈ మేరకు ఆలయ ప్రచార శాఖ పరిధిలో ఉన్న డాలర్ల నిల్వలను ఆడిట్ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించగా.. రికార్డుల్లో ఉన్న లెక్కలకు, వాస్తవంగా ఉన్న నాణేలకు మధ్య భారీ వ్యత్యాసం ఉన్నట్లు గుర్తించారు.



దాదాపు రూ.10 లక్షల విలువైన బంగారు, వెండి డాలర్లు లెక్క తేలకపోవడం గమనార్హం. గత కొంతకాలంగా స్టాక్ రిజిస్టర్‌ను సరిగ్గా నిర్వహించకపోవడం, సిబ్బంది కావాలనే లెక్కల్లో అవకతవకలకు పాల్పడటం వల్ల ఈ పరిస్థితి తలెత్తి ఉండవచ్చని అధికారులు అనుమానిస్తున్నారు.ప్రచార శాఖలో కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్న కొందరు సిబ్బంది పర్యవేక్షణ లోపం వల్లే ఈ గల్లంతు జరిగిందని ప్రాథమికంగా భావిస్తున్నారు. ప్రచార శాఖలోనే ఈ నిల్వలు ఉండటం, అక్కడి నుంచే భక్తులకు విక్రయాలు జరగడం వల్ల, విక్రయాల ద్వారా వచ్చిన ఆదాయాన్ని జమ చేయకుండా పక్కదారి పట్టించారా ? లేక డాలర్లనే నేరుగా మాయం చేశారా ? అనే కోణంలో విచారణ సాగుతోంది. కట్టుదిట్టమైన భద్రత మధ్య ఉండే ఇలాంటి విలువైన వస్తువులు మాయమవ్వడం సిబ్బంది ప్రమేయం లేకుండా సాధ్యం కాదని భక్తులు ఆరోపిస్తున్నారు.ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చినప్పటి నుంచి ఆలయ ఉన్నతాధికారులు లోతైన అంతర్గత విచారణకు ఆదేశించారు. అయితే, ఇంత పెద్ద మొత్తంలో డాలర్లు గల్లంతైనప్పటికీ.. ఇప్పటి వరకు ఆలయ యంత్రాంగం నుంచి అధికారికంగా ఎలాంటి ప్రకటన వెలువడకపోవడం చర్చనీయాంశంగా మారింది. గతంలో కూడా ఇలాంటి చిన్నపాటి ఆరోపణలు వచ్చినప్పటికీ.. ఈసారి ఆడిట్ తనిఖీల్లో అడ్డంగా దొరికిపోవడంతో అధికారులు కఠిన చర్యలకు సిద్ధమవుతున్నారు. బాధ్యులైన వారి నుంచి రికవరీ చేయడంతో పాటు, క్రిమినల్ కేసులు నమోదు చేయాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు.

RNI : APBIL/2023/86665
రాయల్ జర్నలిజం
నిజానికి రాయల్ స్వరం
ద్వి భాషా దినపత్రిక
ROYAL JOURNALISM

# విశాఖపట్నంలో గూగుల్ శంకుస్థాపనకు ముహూర్తం ఫిక్స్..




అమరావతి :విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుకు రంగం సిద్ధమైంది. ఆనందపురం మండలం తర్లువాడలో 308 ఎకరాల భూమిని సిద్ధం చేసి, త్వరలోనే గూగుల్‌కు అప్పగించనున్నారు. రైతుల భూములకు పరిహారం చెల్లింపు పూర్తయింది. సింహాచలం భూముల కేటాయింపునకు సంబంధించిన దస్త్రం రాష్ట్ర ప్రభుత్వానికి చేరింది. బెంగళూరుకు చెందిన ఆర్ఎంజడ్ కార్పొరేషన్ కూడా విశాఖలో భారీ పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధమైంది. ఆ వివరాలు ఇలా ఉన్నాయి.విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుపై కలెక్టర్ కీలక ప్రకటన చేశారు. డేడా సెంటర్‌కు ఫిబ్రవరిలోనే శంకుస్థాపన జరిగే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్ తెలిపారు.గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు ప్రక్రియ వేగంగా జరుగుతోందని.. ఆనందపురం మండలం తర్లువాడ పరిసరాల్లో 308 ఎకరాల భూమిని సిద్ధం చేశామని.. త్వరలోనే ఏపీఐఐసీ ద్వారా గూగుల్‌కు అప్పగిస్తామని ఆయన పేర్కొన్నారు. 51 మంది రైతుల నుంచి సేకరించిన భూములకు గాను 49 మంది ఖాతాల్లో డబ్బు జమ చేశామని.. మిగిలిన ఇద్దరికీ త్వరలోనే చెల్లిస్తామని కలెక్టర్ వివరించారు.గూగుల్ డేటా సెంటర్‌కుఅవసరమైన నీటిని జీవీఎంసీ ద్వారా అందించే పనులు జరుగుతున్నాయని, సింహాచలం భూముల కేటాయింపు దస్త్రం రాష్ట్ర ప్రభుత్వానికి పంపించామని ఆయన తెలిపారు. డేటా సెంటర్ ఏర్పాటుకు నీటి సరఫరా చాలా ముఖ్యం కావడంతో.. దీనికోసం జీవీఎంసీ ద్వారా నీటిని అందించే పనులపై అధికారులు దృష్టి సారించారు. సింహాచలం భూముల కేటాయింపునకు సంబంధించిన ఫైల్స్‌ను రాష్ట్ర ప్రభుత్వానికి పంపించారు. ఈ ప్రక్రియ పూర్తయితే డేటా సెంటర్ ఏర్పాటుకు కీలక ముందడుగు పడినట్లే అంటున్నారు.బెంగళూరుకు చెందిన ఆర్ఎంజడ్ కార్పొరేషన్ ప్రతినిధులు విశాఖపట్నం, విజయనగరంలో పర్యటించారు. ఐటీ పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన భూముల్ని పరిశీలించారు. ఆర్ఎంజడ్ గ్రూపు దావోస్‌లో జరిగిన పెట్టుబడిదారుల సదస్సులో ఏపీలో రూ.83 వేల కోట్ల పెట్టుబడులు పెడతామని ఒప్పందం చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ ఒప్పందంలో భాగంగానే.. విశాఖపట్నంలో ఒక గిగావాట్ సామర్థ్యం కలిగిన డేటా సెంటర్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. 50 ఎకరాల్లో గ్లోబల్ కేపబులిటీ సెంటర్‌ను మొదట ఏర్పాటు చేయనున్నట్లు సంస్థ తెలిపింది. ఈ ప్రాజెక్టులకు అవసరమైన భూములను గుర్తించేందుకు వచ్చారు. రాష్ట్ర ఐటీ శాఖ కార్యదర్శి కాటంనేని భాస్కర్, విశాఖ జిల్లా జాయింట్ కలెక్టర్ విద్యాధరి, ఏపీఐఐసీ అధికారులు ఆ సంస్థ ప్రతినిధుల వెంట ఉన్నారు.అధికారులు ఆర్ఎంజడ్ ప్రతినిధులకు మూడు ప్రాంతాల్లో భూములను పరిశీలనకు అందించారు. విశాఖ జిల్లా ఆనందపురం మండలం జగన్నాథపురం.. విజయనగరంలో ఒక స్థలం.. అలాగే విశాఖపట్నం నగర శివార్లలోని కాపులుప్పాడ ఐటీ లేఅవుట్‌లో భూములను పరిశీలాంచారు. త్వరలోనే ఏయే ప్రాంతాల్లో, ఎంతెంత భూమిని కేటాయించనున్నారనేది స్పష్టమవుతుందని చెబుతున్నారు. ఆర్ఎంజడ్ గ్రూపు, ఆంధ్రప్రదేశ్‌లో భారీ పెట్టుబడులు పెట్టడానికి సిద్ధంగా ఉంది. ఈ పెట్టుబడుల ద్వారా రాష్ట్రంలో ఐటీ రంగం మరింత అభివృద్ధి చెందుతుందని భావిస్తున్నారు. మొత్తం మీద విశాఖపట్నం కేంద్రంగా ఐటీ కంపెనీలు, డేటా సెంటర్లు ఏర్పాటు చేయనున్నారు. ఈ మేరకు అవసరమైన భూముల్ని గుర్తించే పనిలో ్నణ్నారు అధికారుల.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో కీలక పరిణామం.. కేసీఆర్‌కు సిట్ నోటీసులు



హైదరాబాద్: ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక మలుపు చోటు చేసుకుంది. మాజీ సీఎం కేసీఆర్‌కు సిట్ అధికారులు నోటీసులు ఇచ్చారు. నందినగర్‌లోని కేసీఆర్ నివాసానికి వెళ్లి ఆయన పీఏకు నోటీసులు అందజేశారు. రేపు మధ్యాహ్నం 3 గంటలకు అందుబాటులో ఉండాలని నోటీసుల్లో పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన అక్రమ నిఘాపై ఆరా తీయనున్నారు. కాగా, ఈ కేసులో ఇప్పటికే కేటీఆర్, హరీష్ రావు, సంతోష్ రావులను సిట్ అధికారులు విచారించిన సంగతి తెలిసిందే.తెలంగాణ రాజకీయాల్లో పెను సంచలనం సృష్టిస్తున్న ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ వ్యవహారంలో భారత రాష్ట్ర సమితి అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కు స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం నోటీసులు ఇచ్చింది. ఈ కేసు విచారణలో భాగంగా క్షేత్రస్థాయిలో ఆధారాలను సేకరించిన సిట్ అధికారులు.. నేరుగా కేసీఆర్‌ను విచారించాలని నిర్ణయించింది. ఈ మేరకు సిట్ అధికారులు హైదరాబాద్ నందినగర్‌లోని కేసీఆర్ నివాసానికి వెళ్లి ఆయన పీఏకు నోటీసులు అందజేశారు. రేపు మధ్యాహ్నం 3 గంటలకు విచారణకు సిద్ధంగా ఉండాలని నోటీసుల్లో పేర్కొన్నారు. 65 ఏళ్లు పైబడిన దృష్ట్యా కేసీఆర్‌కు విచారణ సమయంలో స్టేషన్ హాజరు ప్రత్యేక మినహాయింపునిచ్చారు. జూబ్లీహిల్స్ స్టేషన్‌కు రావొచ్చు లేదంటే.. హైదరాబాద్‌లోని మరో ప్రాంతాన్ని సూచించవచ్చునని నోటీసుల్లో సిట్ అధికారులు పేర్కొన్నారు. ఈ కేసులో ఇప్పటికే పలువురు బీఆర్ఎస్ అగ్రనేతలను సిట్ విచారించింది. మాజీ మంత్రి హరీష్ రావు, పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, మాజీ ఎంపీ సంతోష్ రావులను ఇప్పటికే సిట్ అధికారులు ప్రశ్నించారు. వీరి నుంచి సేకరించిన వివరాలు, అలాగే ప్రస్తుతం జైలులో ఉన్న పోలీసు అధికారుల వాంగ్మూలాల ఆధారంగా కేసీఆర్‌ను విచారించాల్సిన అవసరం ఉందని సిట్ భావిస్తోంది. గత ప్రభుత్వ హయాంలో నిఘా పరికరాల వినియోగం, రాజకీయ నేతల ఫోన్ల నిఘాపై ప్రధానంగా ఈ విచారణ సాగనున్నట్లు తెలిసింది.మరోవైపు, ఈ చర్యను బీఆర్ఎస్ శ్రేణులు తీవ్రంగా ఖండిస్తున్నాయి. ఇది కేవలం రాజకీయ కక్ష సాధింపు చర్య అని ఆ పార్టీ నేతలు ఆరోపిస్తున్నారు. అయితే.. కోర్టు ఆదేశాలు, సిట్ విచారణలో వెలుగు చూసిన వాస్తవాల ప్రకారమే తాము ముందుకు వెళ్తున్నామని దర్యాప్తు సంస్థలు స్పష్టం చేస్తున్నాయి. రేపటి విచారణలో కేసీఆర్ ఎలాంటి సమాధానాలు ఇస్తారు? సిట్ తదుపరి చర్యలు ఎలా ఉండబోతున్నాయి? అనేది ఇప్పుడు ఉత్కంఠగా మారింది.

**అసలేంటీ ఫోన్ ట్యాపింగ్ కేసు ..?**


గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతిపక్ష నేతలు, న్యాయమూర్తులు, వ్యాపారవేత్తలు, పౌరుల ఫోన్లను నిబంధనలకు విరుద్ధంగా పర్యవేక్షించారనే ఆరోపణలపై ఈ కేసు సాగుతోంది. ఇంటెలిజెన్స్ విభాగంలోని ఎస్ఐబీ టీం ద్వారా రాజకీయ ప్రయోజనాల కోసం, ఎన్నికల సమయంలో నిధుల తరలింపును గమనించేందుకు సుమారు 1200 మందికి పైగా అక్రమ నిఘా ఉంచినట్లు దర్యాప్తులో వెల్లడైంది. 2023 అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత సాక్ష్యాధారాలను రూపుమాపేందుకు హార్డ్ డిస్క్‌లను ధ్వంసం చేయడంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ఈ కేసులో ఇప్పటికే డీఎస్పీ ప్రణీత్ రావుతో పాటు పలువురు ఉన్నత స్థాయి పోలీస్ అధికారులను సిట్ అరెస్ట్ చేసింది. ప్రస్తుతం ఈ విచారణ మాజీ సీఎం కేసీఆర్ సహా కీలక రాజకీయ నేతల చుట్టూ తిరుగుతోంది.

# ఐటీ ఉద్యోగం చేస్తూనే ప్రభుత్వ కొలువులు..



అమరావతి :ఏపీలో గ్రూప్ 2 ఫలితాలు విడుదలయ్యాయి. యువత జీవితంలో ఎన్ని అడ్డంకులు ఎదురైనా కష్టపడి చదివి గ్రూప్-2లో ఉద్యోగాలు సాధించి స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాయి. అనంతపురం జిల్లాకు చెందిన హేమచంద్ర, వినత దంపతులు.. శ్రీ సత్యసాయి జిల్లాకు చెందిన అన్నదమ్ములు వేణుగోపాల్, ఓంప్రకాశ్, మరుగుజ్జు అయిన కవిరాజు వంటివారు తమ పట్టుదలతో ప్రభుత్వ ఉద్యోగాలు పొందారు. వీరితో పాటుగా మరికొందరు కూడా గ్రూప్ 2 ఉద్యోగాలను సాధించారు.జీవితంలో ఎన్ని అడ్డంకులు ఎదురైనా వెనుకడుగు వేయకుండా ముందుకు సాగారు.. కష్టపడి చదివి గ్రూప్-2లో ఉద్యోగాలు సంపాదించారు. ఏపీపీఎస్సీ విడుదల చేసిన గ్రూప్-2 తుది జాబితాలో యువత సక్సెస్ స్టోరీలు ఉన్నాయి. అనంతపురం జిల్లా గన్నెవారిపల్లికి చెందిన హేమచంద్ర, వినత దంపతులు గ్రూప్-2 పరీక్షల్లో ఉద్యోగాలు సాధించారు. హేమచంద్ర, వినత దంపతులు ఇద్దరూ సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు చేస్తూనే గ్రూప్-2 పరీక్షలకు సిద్ధమయ్యారు. కష్టపడి చదివి ఇద్దరూ ప్రభుత్వ ఉద్యోగాలు పొందారు. వినత సబ్-రిజిస్ట్రార్‌గా, హేమచంద్ర ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్‌గా ఎంపికయ్యారు. గతంలో వినతకు కోర్టులో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం వచ్చినా ఆ ఉద్యోగంలో చేరలేదు. ఆ తర్వాత బ్యాంకులో క్లర్క్‌గా కొన్నాళ్లు పనిచేశారు.. అయినా సరే కష్టపడి చదవి గ్రూప్ కొలువు సంపాదించారు.శ్రీసత్యసాయి జిల్లాకు చెందిన అన్నదమ్ముల సక్సెస్ స్టోరీ ఎంతోమందికి స్ఫూర్తి నింపుతోంది. కనగానపల్లికి చెందిన వేణుగోపాల్ గతంలో గ్రూప్-2 రాసి సీనియర్ అసిస్టెంట్ ఉద్యోగం సాధించారు.. ఆయన ప్రస్తుతం విజయవాడ వ్యవసాయశాఖ కమిషనరు కార్యాలయంలో పనిచేస్తున్నారు. వేణుగోపాల్ ఇప్పుడు గ్రూప్-2లో డిప్యూటీ తహసీల్దార్‌గా ఎంపికయ్యారు. వేణుగోపాల్ సోదరుడు ఓంప్రకాశ్ గతంలో నిర్వహించిన గ్రూప్-2లో రెవెన్యూ శాఖలో జూనియర్ అసిస్టెంట్‌తో పాటుగా జిల్లా కోర్టులో ఫీల్డ్ అసిస్టెంట్, ఎగ్జామినర్, జూనియర్ సహాయకుడి ఉద్యోగాలు వచ్చాయి. ఓంప్రకాశ్ ధర్మవరం తహసీల్దార్ ఆఫీస్‌లో ఉద్యోగం చేస్తున్నారు. ఇప్పుడు గ్రూప్ 2లో రాష్ట్ర సచివాలయంలో ఏఎస్‌వో ఉద్యోగానికి ఎంపికయ్యారు.అనంతపురం జిల్లా బెళుగుప్పకు చెందిన కవిరాజు పుట్టుకతోనే మరుగుజ్జు. చిన్నతనంలో కదల్లేని పరిస్థితుల్లో ఉన్న కవిరాజుకు, ఆర్డీటీ స్వచ్ఛంద సంస్థ రూ.12 లక్షలతో బెంగళూరులో చికిత్స చేయించింది. అయినా ఆయన వయసుకు తగిన ఎత్తు పెరగలేదు. ఈ అడ్డంకులను అధిగమించి, బీఈడీ పూర్తిచేసిన కవిరాజు, 2012 డీఎస్సీలో ఎస్జీటీగా ఉద్యోగం సంపాదించారు. ఉద్యోగం చేస్తూనే గ్రూప్-1 పరీక్షలకు సిద్ధమై, రెండో ప్రయత్నంలో విజయం సాధించి ఎంపీడీవోగా ఎంపికయ్యారు. అయితే ఉపాధ్యాయ వృత్తిపై మక్కువతో అందులోనే కొనసాగారు. తాజాగా గ్రూప్-2 పరీక్షల్లో ఉత్తీర్ణులై సబ్ రిజిస్ట్రార్‌గా మరో ఘనత సాధించారు.ఏపీపీఎస్సీ గ్రూప్-2 తుది ఎంపిక జాబితాను విడుదల చేసింది. 2023లో 905 పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చినా.. కోర్టు కేసులు, రిజర్వేషన్ రోస్టర్, స్పోర్ట్స్ కోటా వివాదాల వల్ల తుది జాబితా విడుదల ఆలస్యమైంది. 2023 డిసెంబర్ 7న నోటిఫికేషన్ వెలువడింది. ప్రిలిమినరీ పరీక్ష 2024 ఫిబ్రవరి 25న జరిగింది. మెయిన్స్ పరీక్షలు 2025 ఫిబ్రవరి 23న నిర్వహించారు. వాటి ఫలితాలు 2025 ఏప్రిల్ 4న వెల్లడయ్యాయి. ఇప్పుడు తుది ఎంపిక జాబితా విడుదలైంది. రిజర్వేషన్ రోస్టర్‌కు సంబంధించిన సమస్యలు, స్పోర్ట్స్ కోటాపై హైకోర్టులో కేసులు ఈ ప్రక్రియ ఆలస్యానికి ప్రధాన కారణాలు. స్పోర్ట్స్ కోటా సర్టిఫికెట్లను పరిశీలించడానికి కూడా షాప్ సంస్థ ఎక్కువ సమయం తీసుకుంది. ఈ జాప్యం వల్ల అభ్యర్థులు సుదీర్ఘకాలం వేచి చూడాల్సి వచ్చింది.


# ఏపీలో పర్యాటకానికి కొత్త మెరుగు.. ఎనిమిది చోట్ల హౌస్ బోట్లు, హాయిగా విహరించొచ్చు..



అమరావతి :ఆంధ్రప్రదేశ్‌లో పర్యాటక రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 8 పర్యాటక ప్రాంతాల్లో కొత్తగా హౌస్ బోట్లు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సిద్ధమైంది. ఈ మేరకు ప్రైవేట్ ఆపరేటర్లకు అనుమతులు మంజూరు చేసింది. దాదాపు రూ. 10 కోట్ల పెట్టుబడులతో వివిధ సంస్థలు ఈ హౌస్ బోట్లను ఏర్పాటు చేయనున్నాయి. కాగా, పర్యాటకులకు మెరుగైన సేవలు అందించేందుకు.. ఆయా ప్రాంతాల్లో ప్రభుత్వం మౌలిక సదుపాయాలు కల్పిస్తోంది.రాష్ట్ర పర్యాటక రంగానికి మరింత ఊతం ఇచ్చేలా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. అందులో భాగంగా టూరిజం డిపార్ట్‌మెంట్ మౌలిక వసతులను మెరుగుపరుస్తోంది. ఈ క్రమంలో 8 కొత్త పర్యాటక ప్రాంతాల్లో హౌస్‌బోట్లు ఏర్పాటు చేసేందుకు కూటమి సర్కార్ సిద్ధమైంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రధాన నదులు, రిజర్వాయర్లలో వీటిని నిర్వహించేందుకు ప్రైవేట్ ఆపరేటర్లు ఆసక్తి కనబర్చారు. ఈ నేపథ్యంలో దీనికి సంబంధించిన అనుమతులు ఇచ్చేశారు. త్వరలో ఎంపిక చేసిన పర్యాటక ప్రాంతాల్లో హౌస్ బోట్లు అందుబాటులోకి రానున్నాయి.రాజమండ్రిలోని సరస్వతీ ఘాట్, పుష్కర ఘాట్, అనకాపల్లి జిల్లాలోని కొండకాకర్ల సరస్సు, సూర్యలంక, భవానీ ద్వీపం, కడప జిల్లాలోని గండికోట, విశాఖ జిల్లా గంభీరం, అల్లూరి జిల్లా తాజంగి రిజర్వాయర్‌లో హౌస్ బోట్లు నిర్వహించేందుకు ప్రైవేటు ఆపరేటర్లకు అనుమతులు మంజూరు అయ్యాయి. మొత్తంగా రూ. 10 కోట్ల పెట్టుబడులతో పలు సంస్థలు వీటిని ఏర్పాటు చేయనున్నాయి. ఈ పర్యాటక ప్రాంతాల్లో సింగిల్, డబుల్ బెడ్ రూం హౌస్ బోట్లను నడపనున్నారు.కాగా, విజయవాడ కృష్ణా నది మధ్యలోని భవానీ ద్వీపంలో హౌస్ బోట్లను ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించిన విషయం తెలిసిందే. అయితే టికెట్ బుకింగ్ ఇంకా ప్రారంభించలేదు. ఇక్కడ రెండు హౌస్ బోట్లతో పాటు రొమాంటిక్ ఫ్లోట్ బోట్, డైన్ బోట్ కూడా ఏర్పాటు చేశారు. ఇక నెల్లూరు జిల్లా స్వర్ణాల చెరువు , కర్నూలు జిల్లాలోని గార్గేయపురం, కోనసీమ ఎదుర్లంకలో కూడా ఇలాంటి హౌస్ బోట్లు నిర్వహించేందుకు ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసింది.

**హాయిగా విహరించొచ్చు..:** ఎంపిక చేసిన పర్యాటక ప్రాంతాల్లో ఈ హౌస్ బోట్లు నిర్వహించేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలను ప్రభుత్వం నిర్మించనుంది. అందులో భాగంగా జెట్టీల ఏర్పాటుకు అవసరమయ్యే స్థలం కేటాయింపులు జరుగుతున్నాయి. వాటికి తాగునీరు, కరెంట్ సౌకర్యాలు కల్పిస్తున్నారు. ఈ పనులు పూర్తయ్యాక పర్యాటకులకు సేవలు అందించడానికి హౌస్ బోట్లు సిద్ధమవుతాయి. ఈ హౌస్ బోట్లలో.. ఒక్కోదాంట్లో దాదాపు ఆరుగురు హాయిగా విహరించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇక రొమాంటిక్ ఫ్లోట్ బోట్, డైన్ బోటులో బర్త్‌డే పార్టీలు, యానివర్సరీలు.. లాంటివి ఏమైనా ప్రత్యేక సందర్భాలను సెలబ్రేట్ చేసుకోవచ్చు. డైన్ బోట్‌లో లంచ్, డిన్నర్ కూడా ఏర్పాటు చేస్తారు.గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని పర్యాటకుల భద్రతకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోంది. హౌస్ బోట్లు ఏర్పాటు చేసే ప్రతి చోట కంట్రోల్ రూం ఉండనుంది. అందులో పోలీసులతో పాటు వివిధ శాఖల ఉద్యోగులు ఉంటారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా బోట్లను ఎప్పటికప్పుడు తనిఖీ అధికారులు చేయనున్నారు. నదులు, రిజర్వాయర్లలో వరద ఎక్కువగా ఉంటే.. పర్యాటకులను అనుమతించకుండా ప్రణాళికలు రూపొందించారు.

# శ్రీశైలంలో వారందరికి అద్భుత అవకాశం.. ఉచితంగా స్పర్శ దర్శనం, ఈ నెలలో రెండోసారి



అమరావతి :శ్రీశైలం దేవస్థానం పాలకమండలి చెంచు గిరిజనులకు ప్రతి నెల చివరి బుధవారం ఉచిత స్పర్శ దర్శనం కల్పిస్తోంది. జనవరిలో మేకలబండ, హఠకేశ్వరం, సున్నిపెంట, పల్నాడు, మాచర్ల, దుర్గి మండలాలకు చెందిన 232 మంది చెంచులకు ఈ అవకాశం లభించింది. రూ.500, రూ.300 టిక్కెట్లు కొనుగోలు చేసిన భక్తులకు ఉచిత లడ్డూల పంపిణీ కూడా కొనసాగుతోంది.. డిసెంబర్ నుంచి ఈ పంపిణీ ప్రారంభమైంది.శ్రీశైలం దేవస్థానం పాలకమండలి ఇటీవల కీలక నిర్ణయం తీసుకుంది. చెంచు గిరిజనుల ప్రాముఖ్యతను గుర్తించి.. వారికి ప్రతి నెల ఆఖరి బుధవారం ఉచిత స్పర్శ దర్శనం కల్పిస్తున్న సంగతి తెలిసిందే. జనవరిలో చెంచులకు మరోసారి ఉచిత స్పర్శ దర్శనం కల్పించింది. బుధవారం రోజు మేకలబండ, హఠకేశ్వరం, సున్నిపెంట, పల్నాడు, మాచర్ల, దుర్గి మండలాలకు చెందిన చెంచులకు మల్లన్న దర్శన భాగ్యం దక్కింది. మొత్తం 232 మంది చెంచులకు స్వామివారి స్పర్శ, అమ్మవారి దర్శనాలు చేయించారు. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ రమేష్‌నాయుడు, ఈవో శ్రీనివాసరావు చెంచుల వెంట దర్శనానికి వెళ్లారు.గత నెల ముక్కోటి ఏకాదశి సందర్భంగా ప్రారంభమైన ఈ ఉచిత స్పర్శ దర్శనం.. ప్రతి నెల చివరి బుధవారం కొనసాగుతుందని తెలిపారు. ఈసారి మేకలబండ, హఠకేశ్వరం, సున్నిపెంట, పల్నాడు, మాచర్ల, దుర్గి మండలాలలోని చెంచు గిరిజనులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారని ఈవో తెలిపారు. చెంచులు తప్పెట చప్పుళ్లతో, తమ సంప్రదాయ నృత్యాలు చేస్తూ ఆలయంలోకి ప్రవేశించారు. వీరికి ఆలయ అధికారులు, సిబ్బంది ఘనస్వాగతం పలికి, దర్శన భాగ్యం కల్పించారు. చెంచు గిరిజనుల ప్రాముఖ్యతను గుర్తించి, వారికి ఈ సదుపాయం కల్పించడం చాలా సంతోషకరమని ఆలయ అధికారులు పేర్కొన్నారు.శ్రీశైలం మహాక్షేత్రంలో, రూ.500 స్పర్శ దర్శనం, రూ.300 అతి శీఘ్ర దర్శనం టిక్కెట్లు కొనుగోలు చేసిన భక్తులకు ఉచిత లడ్డూలు పంపిణీ చేస్తున్నారు. ఈ లడ్డూల పంపిణీ డిసెంబర్ నుంచి ప్రారంభమైన సంగతి తెలిసిందే. భక్తులకు సౌకర్యంగా ఉండేలా 9, 10 కౌంటర్ల ద్వారా ఈ ఉచిత లడ్డూలను అందిస్తున్నారు. స్పర్శ దర్శనం టిక్కెట్ తీసుకున్న ప్రతి భక్తుడికి 100 గ్రాముల లడ్డూలు రెండు ఇస్తున్నారు. ఇక రూ.300 అతి శీఘ్ర దర్శనం టిక్కెట్ కొనుగోలు చేసిన వారికి ఒక లడ్డూను ఉచితంగా అందిస్తున్నారు. అలాగేభ్రమరాంబాదేవి ఆలయం వెనుక భాగంలో కైలాస కంకణాల కౌంటర్ వద్ద, అలాగే రథశాల వద్ద ఒక కొత్త విరాళ కేంద్రాన్ని కూడా ప్రారంభించారు. ఈ కేంద్రాల ద్వారా భక్తులు తమ విరాళాలను అందించవచ్చు.

RNI : APBIL/2023/86665
రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM

# Invisible wars and organised crime: India's battle beyond the battlefield


I have consistently maintained that organised terrorism is a complex low-cost war and not a crime of rage or passion. Terrorists kill unarmed civilians by stealth and deception. They abuse wider trust among communities. They seek to degrade the identity of victims and destroy the faith of people in the ability of their state to protect them. Terrorism seeks to paralyse and cripple the all-round potentials and capacities of a state and society. But a deeper examination suggests that it is also a potent weapon of geopolitics.Hence, neither the conventional military means nor the routine criminal justice system is in a position to eradicate the threat of terrorism in a definitive time frame and that too at sustainable material-human costs. The Pakistani military has built an elaborate transnational support structure for Islamic terrorism to attack India. It seeks to fracture our national cohesion and destroy the security of our public spaces to cripple our optimal rise as a nation. Terrorism may have generated a degree of boomerang impact for Pakistan, where some of its proxies have turned against it, but it has consistently and consciously nurtured terrorism to deploy it against India.A terror attack on the soil of any nation indicates the failure or incapacity of at least some of its institutions. Under these circumstances, a military response is the only option. Successful military attacks on terrorists and their infrastructure help prevent further attacks at least temporarily. But given the symbiotic linkages of terrorism with organised crime and radicalism at one end and geopolitics at the other, I doubt that military strikes are sufficient to eliminate the threat of terrorism. Besides, over-reliance on conventional military means against irregular war of any shade drains national energies, impacting long-term capacities.A total military victory against terrorism may be possible only at exorbitant material, human and developmental costs. A developing nation that depends largely upon imported hardware for its military security has to be particularly careful. Terrorists are low-cost dispensable proxies of terror perpetrators. A large pool of radicalised youth, alongside easy access to weapons and dirty cash, shall ensure an abundant supply of terrorists willing to kill and die in the name of Islam.Hence, the Indian state has to explore effective, innovative and sustainable strategies to win this war within a definite time frame. Prime Minister has been consistently highlighting the twin threat of organised crime and radicalism alongside terrorism. It is assessed that organised crime may be generating hundreds of billions of dollars of dirty money in India itself to feed local and regional infrastructure of terrorism. Organised criminals are suspected of subverting the integrity of state institutions not only in the developing world but to some extent even in the developed world. The entire phenomenon is so clandestine and fluid that the real global masterminds of organised crime can never be pinned down.As per the Cost War project of Brown University, the United States has spent nearly 8 trillion dollars in the war against terror, which also involved human casualties of around 5 million. Yet the war remained inconclusive. The resultant hit to the US economy depleted its capacity to dominate the world the way it had done in the previous century. It conceded an edge to China in many of the cutting-edge advanced technologies. The hidden complexities of Pak-linked Islamic terrorism may also be formidable. Despite the detection of Osama Bin Laden in Pakistan, there was no serious consequence for the Pakistani military. This generates an apprehension that powerful global forces consider Pakistan's terror capacity as an effective weapon to pursue their geopolitical agenda. We have a very professional military. Pakistan is no match for us. Even impartial global media, including the anti-India New York Times, has confirmed precision strikes of targets deep inside Pakistan territory by Indian defence forces. They have also exposed the bluff and falsehood of Pakistani counter-claims of hitting Indian targets.Yet Pakistan's unfettered access to advanced Chinese weapons may potentially dilute our advantage. Besides, the Pak military is least committed to its people. Its senior functionaries continue to enrich themselves through dirty and deniable means. They con their masses and serve the agenda of other powerful global forces. Pakistan shall continue to retain its utility for certain global powers who will never let it sink completely. Hence, despite the discontinuation of military supplies to Pakistan by the West, it is assessed that sections of powerful incumbents within their establishments may be having an illicit nexus with the Pak deep state.On the other hand, India is indeed being bled through thousands of invisible cuts. Apart from external enemies, many influential locals may - knowingly or unknowingly — be doing the same. This is what explains our relatively deficient output on most parameters of governance and national power compared to China. This is even though we are an open and competitive society and they are an opaque and authoritarian state. The primary culprit in this direction is bound to be a higher degree of subversion, backed by global organised crime networks. Clandestine



global organised crime networks derive their strength from subverted criminal- justice systems in the developing world. It allows them to run parallel regimes in selected pockets and sectors through their proxies. They do not merely infiltrate key institutions but succeed in even hijacking them. It helps neuter the overall capacities of the concerned state to optimally empower and protect itself.This phenomenon is particularly glaring in most of South America and parts of Africa. But our challenges may be formidable given the sheer geopolitics of the region and the extent of radicalisation amongst Muslim youth amidst Pakistani capacity to aggregate and coordinate terror and organised crime networks.Hence pursuit of our Prime Minister's aspiration for zero tolerance for terrorism calls for a larger transformation of our systems and psyche. We need a model of governance that optimises our economic and technological strength at a faster pace to bolster our capacities in the sphere of national security. Simultaneously we must focus on innovative strategies to deter and win all shades of irregular, hybrid, covert or even conventional warfare at sustainable costs to protect our growth and developmental goals and potentials.

# Klaus Schwab: The Oracle of Davos falls

World Economic Forum, once seen as a summit of global solutions is turning out to be curated illusion — where altruism was performance, and power wore the mask of benevolenceEach year, the anointed elite flew to Davos to witness Klaus Schwab's pageantry — where lofty proclamations drowned out the unresolved crises of poverty, health emergencies, and food insecurity. They gathered in alpine luxury, more suited to honeymoons than humanitarian reckoning, to moralise about catastrophes unfolding continents away. The spectacle revealed not merely paradox, but a deliberate choreography of geopolitical theatre — where privilege cloaked itself in altruism and global suffering was repurposed as elite currency.Klaus Schwab, the architect of this icy Olympus, the World Economic Forum's omnipresent paterfamilias, has long styled himself as the cerebral messiah of stakeholder capitalism. With almost oracular cadence, he declared: "The pandemic represents a rare but narrow window of opportunity to reflect, reimagine, and reset our world." It was the kind of proclamation that sounded benevolent to some and Machiavellian to others. To his admirers, he was a prophet of multilateralism and sustainable development; to his critics, a grandiose technocrat cloaked in the language of humanism, who sought not to dismantle the system of inequity but to rebrand it.Schwab's legacy, now embroiled in scandal and precipitous retreat, was always a palimpsest: the elegant prose of visionary change obscuring darker subtexts of elitism, opacity, and manipulation. The recent whistleblower allegations — detailing misuse of institutional funds, methodological tampering in flagship reports, and attempts to solicit a Nobel Peace Prize, have only validated the long-held suspicions of those who viewed Davos as a vaudeville of virtue signalling. The Financial Times called it a "downfall in Davos," yet it is not merely the toppling of a man, but the implosion of a grand narrative that spanned five decades.One cannot ignore the irony that the very man who exhorted the world to "build back better" is accused of bending institutional mechanisms to bolster personal prestige. That Schwab allegedly altered the methodology of the Global Competitiveness Report to curry favour with petulant governments speaks volumes-not only about his imperium within the WEF but about the pliability of 'truth' within the elite consensus. "Over the years I continued to engage with the methodology to improve and maintain the credibility of the report," Schwab protested. But in the realm of epistemic governance, "engagement" too often becomes a euphemism for expedient distortion.That Schwab's decline coincides with his octogenarian twilight lends the entire episode a tragic Shakespearean air-Lear exiled from his castle not by storm or sword, but by memo. A figure who once dined with monarchs and ministers now pens rebuttals to anonymous emails and threatens defamation lawsuits. His supporters insist he is the target of "character assassination"; others call it a karmic revelation. In his April 1st, email to the trustees, Schwab remarked with characteristically self-assured solemnity, "It is evident that I do not have to strive any more to create a legacy." And yet now, with his departure expedited and ignominy encroaching, that legacy appears less a monument and more a mausoleum. Few remember that Schwab's intellectual lineage was forged not merely in the groves of academia but in the grey spaces between policy, industry, and ideological hegemony.His 1971 book Modern Enterprise Management in Mechanical Engineering proposed the then-novel idea that corporations ought to serve all stakeholders, not just shareholders. On the surface, this was prescient. But the WEF he built around that idea became a quasi-aristocracy of corporate nobles, where virtue was worn as adornment and seldom as a burden. He mastered the theatre of global benevolence, wrapping laissez-faire capitalism in the warm hues of inclusivity and green ambition.In Davos, climate activists mingled with oil executives, AI ethicists with surveillance capitalists. To attend was to be consecrated among the responsible elite — a spectacle of noblesse oblige, where the powerful confessed the sins of others while affirming




their salvific role.Behind the curtains of this alpine symposium, Schwab reportedly centralised control, maintaining a grip so unrelenting that one senior WEF member remarked: "He should have left years ago, but he obviously couldn't. I am sure he'll fight tooth and nail." That insight now reads as prophecy, as Schwab's once — invulnerable façade disintegrates under the weight of new probes, internal dissent, and boardroom tremors.To speak of Schwab without addressing the WEF's governance is to narrate Hamlet without Denmark. The 2015 Swiss designation of WEF as an "international organisation for public-private cooperation"— complete with tax privileges and special legal status-revealed not neutrality, but institutional sanctification of elite opacity. The requirement that a Schwab family member remain on the board perpetuates not merely nepotism, but a dynastic arrogance that belies the Forum's democratic posturing. What began as an initiative for transnational dialogue became, over time, an ecclesiastic council for technocratic orthodoxy. And still, despite these revelations, Schwab clings to the mythos of personal sacrifice: he waived bonuses, accepted below — market salaries, and saw his spouse offer unpaid labour. One is reminded of Talleyrand's dictum: "They have learned nothing and forgotten nothing." That Schwab, in the end, saw his predicament through the lens of personal martyrdom rather than institutional accountability is less surprising than it is depressingly emblematic.Uncommonly recounted is Schwab's fierce control over the Forum's narrative architecture. Staff have long whispered of ghostwritten books produced under WEF auspices, generating royalties attributed to Schwab, marketing funded by the Forum, and arguments constructed by its analysts. While commonplace in think tanks, the scale and lack of disclosure here were part of a broader pattern: an empire of ideas with a singular sovereign. Even his aspirational bid for a Nobel Peace Prize-allegedly encouraged by staff at his behest-reveals a man intoxicated not only by influence but by immortality.What remains of Klaus Schwab's WEF is uncertain. Børge Brende and Peter Brabeck-Letmathe may attempt to re-legitimise its mission, dust off its public trust and reaffirm its relevance. But among the Forum's financiers and acolytes, there is growing apprehension: does Davos remain magnetic without its high priest? One insider put it plainly: "That is the biggest worry at the moment. Does it die with him or stick to WEF?"As Klaus Schwab recedes into the footnotes of history, his final chapter remains unwritten-perhaps he will pen memoirs to catalogue his intentions and proclaim his innocence. Yet, even if he evades formal censure, the myth he so carefully constructed is unravelling. He may be remembered less for the ideals he championed than for the grand illusion he perpetuated: that Davos was a fortress of solutions rather than a gilded stage of detached spectacle. Men like Schwab are often seen as the disease itself, but in truth, they are the symptoms-the parasites-deeply versed in the art of manipulation, thriving within societies long afflicted by such endemic corruption.Like all ideologues who outlive their eras, Schwab is not merely fading; he is being unmasked, his carefully woven illusions stripped away by the very crises he sought to orchestrate. The page turns, and the Forum endures, but the man who made it immortal now stands conspicuously mortal, and the mountain echoes differently when its oracle falls silent.

# Finally Some Good News To Indian Students in UK!



The United Kingdom has been one of the most popular destinations for Indian students in recent years. But strangely, even the United Kingdom had been cutting down on the student intake and employment opportunities.However, the latest free trade agreement that was signed by India and the European Union has come as a much needed reprieve on this matter and here's a look into the same.Indian young professionals graduating from universities and higher education institutions across the European Union are set to benefit from a major policy push aimed at attracting global talent.Under updated EU mobility and post study residence frameworks, Indian students will now have a guaranteed window of at least nine to twelve months to remain in the host country after completing their education and actively seek employment.This move is part of the European Union's broader strategy to address skill shortages across key sectors such as technology, healthcare, engineering, research, green energy, and advanced manufacturing.By allowing graduates more time to transition from education to employment, EU nations hope to retain highly trained international talent instead of losing them to competing destinations like the United States, Canada, or Australia.For Indian students, who form one of the largest international student communities in Europe, this change offers greater stability and planning flexibility. Earlier, many graduates faced tight timelines that forced them to leave the country before securing suitable roles. The extended job search period reduces that pressure and improves chances of landing roles aligned with their qualifications.Education consultants note that this policy could significantly boost Indian enrollments in EU institutions over the next few years. With clearer post study pathways and improving work opportunities, Europe is increasingly positioning itself as a long term career destination rather than just an academic stopover for Indian youth.

# Horrifying Jan 2026 For Jobs: What's Happening?

2026 could not have started on any worse note as January has started to record a significant number of layoffs as leading companies have started to fire employees, left right and centre.January 2026 layoffs are drawing attention across industries, but the numbers need careful context rather than headline shock.Amazon has announced a fresh round of about 16,000 corporate job cuts in January 2026. This comes after nearly 14,000 roles were eliminated in late 2025. Taken together, Amazon has reduced close to 30,000 corporate positions over the past few months, reflecting tighter cost controls after years of rapid expansion.Intel's situation is more severe. The company has confirmed plans to cut around 24,000 jobs globally, nearly 20 percent of its workforce. While these reductions span 2025 and early 2026, they underline Intel's struggle to restructure amid intense competition in the AI and semiconductor space.UPS is also reshaping its workforce. In 2025, the company cut nearly 48,000 jobs as part of network consolidation and efficiency drives. For 2026, UPS has signaled additional reductions of up to 30,000 roles, largely linked to automation and reduced dependence on Amazon shipments.Tyson Foods has announced layoffs tied to plant closures. The largest impact came from the closure of its Nebraska beef plant, affecting about 3,200 workers. When combined with smaller shutdowns elsewhere, total job losses linked to recent restructuring approach 4,900.Meta, meanwhile, is cutting roughly 1,500 jobs, mainly within its Reality Labs division, as it reallocates resources toward artificial intelligence and core platforms.It is strange to see so many global companies with a huge Market index in firing employees at such an elevated pace as this was not what was expected in the first place.

# Trump Not Sparing Even Newborns: Here's The Story?



Donald Trump is one of the most radical and unpredictable global leaders and he has been living up to this reputation on a daily basis. Now, he has started to go after the newborn population and here's a look into the same.US President Donald Trump has unveiled a new proposal called Trump Accounts aimed at giving every newborn American a financial head start from birth. As per the plan children born in the United States between January 1 2025 and December 31 2028 will automatically receive a one time government funded investment of 1000 dollars in a special account created in their name.The money will be invested in low cost stock market index funds and allowed to grow over time through compounding. Parents relatives employers and others can also contribute additional amounts each year within a fixed limit.The funds will remain locked during childhood and can be accessed later for key life needs such as higher education starting a business or buying a home with full access coming in adulthood.Trump has pitched the initiative as a long term wealth building tool that ensures every child regardless of background has a financial stake in the country's economic future.Supporters argue that starting investments at birth could significantly reduce wealth gaps over time. Critics however have raised concerns about costs government priorities and whether market linked accounts are suitable for a universal social program.The initiative is part of a broader economic policy push and is expected to be debated intensely as the US heads into a politically charged period.

# Trump's Indian Origin Officer Messes Up Security!

Donald Trump did something interesting with regard to hiring his team of officers this time as he roped in several Indians for crucial positions in the system. This has now backfired badly as an Indian origin individual has created a panic situation.The head of the United States Cybersecurity and Infrastructure Security Agency CISA is facing scrutiny after reports revealed that Indian origin Madhu Gottumukkala, the agency's acting director, uploaded sensitive government contracting documents into a public version of ChatGPT, triggering an internal security review by the Department of Homeland Security DHS.According to reports, the documents were not classified but were marked "For Official Use Only", meaning they were restricted to internal government systems and not meant to be shared on public platforms.The uploads reportedly took place last year and were flagged by automated monitoring tools designed to detect potential data leaks. Following these alerts, DHS initiated a review to assess whether the incident posed any broader security risks.What has raised eyebrows is that most DHS employees are prohibited from using public AI tools like ChatGPT due to cybersecurity concerns. Gottumukkala, however, had been granted a limited exception, which officials say was intended




for short term and controlled use. Even so, cybersecurity experts argue that entering sensitive material into public AI systems can expose government data to unintended access or long term retention risks.The incident has reignited debate around AI usage within government agencies, particularly ironic given CISA's core responsibility of safeguarding federal networks and critical infrastructure. While no confirmed damage has been disclosed so far, the episode highlights growing challenges in balancing innovation with security in the age of artificial intelligence.


# War On H1B Visa Fraud: Texas Is Going To Burn!



The kind of fraud activities happening around the H1B scams in the United States is through the roof and the consequences are going to be felt now. Here's a look into the series of events involving the same.Texas officials have launched a major probe into suspected abuse of the H-1B visa program, starting with three North Texas companies. Attorney General Ken Paxton said the businesses are under investigation for allegedly setting up "ghost offices," fake websites, and misleading addresses to sponsor foreign workers without conducting real business operations.In one case, a single-family home was listed as the official office while an unfinished building was cited as the worksite. Paxton emphasized that any attempt to cheat the visa system will face serious legal consequences, and the investigation aims to protect jobs for local workers and ensure compliance with federal regulations. The companies under review have not been publicly named, and no charges have been filed so far.At the same time, Governor Greg Abbott has ordered a freeze on all new H-1B visa petitions by Texas state agencies and public universities through May 31, 2027. Agencies seeking exemptions must obtain written approval from the Texas Workforce Commission and report on their past visa activity.The move is intended to prioritize hiring qualified Texans while tightening oversight of foreign worker programs. Critics warn the freeze could strain sectors such as healthcare and research, which often rely on skilled foreign professionals.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM








# ఫామ్ ఔట్.. ఫ్యూచర్ ఇన్ డౌట్!



టీమిండియా స్టార్ క్రికెటర్ సంజూ శాంసన్‌కు ప్రస్తుతం గడ్డుకాలం నడుస్తోంది. టీ20 వరల్డ్ కప్‌కు ముందు లభించిన అద్భుతమైన అవకాశాలను సంజూ చేజార్చుకుంటున్నాడు. న్యూజిలాండ్ జట్టుతో జరుగుతున్న ప్రస్తుత టీ20 సిరీస్‌లో సంజూ శాంసన్ పేలవ ప్రదర్శన అభిమానులను నిరాశపరచడమే కాకుండా.. జట్టులో సంజూ శాంసన్ స్థానంపై నీలి నీడలు కమ్ముకునేలా చేసింది.ఓపెనర్‌గా బరిలోకి దిగుతున్న సంజూ శాంసన్.. ఈ సిరీస్‌లో ఇప్పటివరకు ఆడిన నాలుగు మ్యాచ్‌ల్లో కలిపి కేవలం 40 పరుగులు మాత్రమే చేశాడు. సంజూ శాంసన్ స్కోర్లు వరుసగా 10,8,0, 24 మాత్రమే చేశాడు. ముఖ్యంగా నాలుగో మ్యాచ్‌లో క్రీజులో పాతుకుపోయేందుకు ప్రయత్నించినప్పటికీ.. భారీ స్కోరు చేయలేకపోయాడు. గౌతమ్ గంభీర్ నేతృత్వంలోని జట్టు యాజమాన్యం సంజూ శాంసన్‌పై నమ్మకంతో శుభ్‌మన్ గిల్ వంటి ఆటగాళ్లను పక్కన పెట్టినప్పటికీ.. సంజూ శాంసన్ ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోలేకపోతున్నాడు.ఓ వైపు సంజూ విఫలమవుతుంటే.. మరోవైపు ఇషాన్ కిషన్ మిడిలార్డర్‌లో నిలకడగా రాణిస్తూ తన పట్టు బిగిస్తున్నాడు. సంజూ శాంసన్ షాట్ సెలక్షన్, ఒత్తిడిలో ఆడే తీరుపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఒకవేళ సంజూ శాంసన్ తన ఫామ్ అందుకోలేకపోతే రాబోయే వరల్డ్ కప్‌లో అభిషేక్ శర్మతో కలిసి ఇషాన్ కిషన్ ఓపెనింగ్ చేసే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. ఇదిలా ఉండగా.. బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ మాత్రం సంజూను సమర్థించారు. సంజూ ఓ పెద్ద ఇన్నింగ్స్‌కు కేవలం అడుగు దూరంలో ఉన్నాడని.. అతను త్వరలోనే ఫామ్ అందుకుంటాడని ధీమా వ్యక్తం చేశారు.సిరీస్‌లో చివరిదైన ఐదో టీ20 మ్యాచ్ తిరువనంతపురంలో జరగనుంది. ఇది సంజూ శాంసన్‌కు సొంత మైదానం కావడం విశేషం. విమర్శకులకు సమాధానం చెప్పడానికి, వరల్డ్ కప్ జట్టులో తన చోటును సుస్థిరం చేసుకోవడానికి ఇది అతనికి చివరి అవకాశం. ఫిబ్రవరి 7 నుంచి ప్రారంభం కానున్న మెగా ఈవెంట్ కోసం సెలక్టర్లు త్వరలోనే తుది నిర్ణయం తీసుకోనున్నారు. ఈ నేపథ్యంలో కేరళ స్టార్ బ్యాటర్ ఈ అవకాశాన్ని ఎలా వాడుకుంటాడో వేచి చూడాలి.

# సీఫెర్ట్, సాంట్నర్ కాదు.. న్యూజిలాండ్ విజయానికి కారణం అదే!




న్యూజిలాండ్‌తో ఐదు టీ20ల సిరీస్‌లో టీమిండియాకు బిగ్ షాక్ తగిలింది. వరుసగా మూడు మ్యాచ్‌ల్లో విజయం సాధించి సిరీస్ కైవసం చేసుకున్న టీమిండియాకు అనూహ్య పరాజయం ఎదురైంది. వైజాగ్ వేదికగా బుధవారం జరిగిన నాలుగో టీ20లో 50 పరుగుల తేడాతో చిత్తయ్యింది. టీమిండియా తరహాలో పూర్తి ఆధిపత్యం చెలాయించిన న్యూజిలాండ్ ఎట్టకేలకు విజయాన్ని అందుకుంది.టీమ్ సీఫెర్ట్(36 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్స్‌లతో 62), డెవాన్ కాన్వే(23 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్స్‌లతో 44) విధ్వసంకర బ్యాటింగ్‌తో శుభారంభాన్ని అందించగా.. డారిల్ మిచెల్(18 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్స్‌లతో 39 నాటౌట్) తనదైన మెరుపులతో అదిరిపోయే ముగింపునిచ్చాడు. బౌలింగ్‌లో జాకోబ్ డఫ్ఫీ, మ్యాట్ హెన్రీ పవర్ ప్లేలోనే భారత్‌ను దెబ్బతీయగా.. మిచెల్ సాంట్నర్, ఇష్ సోధీ మిడిల్ ఓవర్లలోనే కట్టడి చేశారు.అయితే న్యూజిలాండ్ బ్యాటింగ్, బౌలింగ్ కంటే ఫీల్డింగే ఆ జట్టుకు విజయాన్నందించిందని క్రికెట్ ఎక్స్‌పర్ట్స్ అభిప్రాయపడుతున్నారు. కళ్లు చెదిరే క్యాచ్‌లు.. మైమరిపించే రనౌట్.. అసాధారణ బౌండరీ స్టాప్స్ న్యూజిలాండ్‌ను గెలిపించాయని చెబుతున్నారు. ముఖ్యంగా సూర్యకుమార్ యాదవ్ ఇచ్చిన రిటర్న్ క్యాచ్‌ను జాకోబ్ డఫీ అందుకున్న తీరు ఈ సిరీస్‌కే హైలైట్ అని చెబుతున్నారు.శివమ్ దూబే రనౌట్ కూడా మ్యాచ్‌ను ఫలితాన్ని శాసించిందని అభిప్రాయపడుతున్నారు. డేంజరస్ అభిషేక్ శర్మ క్యాచ్‌ను బౌండరీ లైన్ వద్ద డెవాన్ కాన్వే పట్టిన తీరు కూడా అమోఘమని కొనియాడుతున్నారు. క్యాచ్‌లతో పాటు న్యూజిలాండ్ ఆటగాళ్లు ఆపిన పరుగులు, బౌండరీలు కూడా వారి విజయంలో కీలక పాత్ర పోషించాయని చెబుతున్నారు. ఏది ఏమైనా న్యూజిలాండ్ ఫీల్డింగ్ మరో లెవల్‌లో ఉందని చెబుతున్నారు. విపరీతమైన డ్యూ మధ్య కూడా ఒక్క క్యాచ్ చేజార్చలేదని ప్రశంసిస్తున్నారు. ఇప్పటికే ఈ సిరీస్‌ను భారత్ 3-1తో గెలిచినా.. నాలుగో టీ20 విజయం న్యూజిలాండ్ ఆత్మవిశ్వాసాన్ని రెట్టింపు చేయనుంది. ఐదో టీ20 శనివారం తిరువనంతపురం వేదికగా జరగనుంది.

# లాక్ డౌన్ విషయంలో అనుపమ మౌనానికి కారణమేంటి?



సినీ ఇండస్ట్రీలో పోటీ విపరీతంగా పెరిగిన నేపథ్యంలో ఏ సినిమాకైనా ప్రమోషన్లు చాలా కీలకంగా మారాయి. సినిమాను ఎంత బాగా ప్రమోట్ చేస్తే అది ఆడియన్స్ లోకి అంత ఎక్కువగా వెళ్తుందనేది ఒప్పుకోవాల్సిన వాస్తవం. ప్రమోషన్స్ బాగా చేసి, సినిమాపై హైప్ క్రియేట్ చేస్తే మూవీకి మంచి ఓపెనింగ్స్ దక్కే అవకాశం కూడా ఉంది. ఈ విషయాన్ని ఇప్పటికే పలు సినిమాలు ప్రూవ్ కూడా చేశాయి. అందుకే ప్రతీ ఒక్కరూ తమ తమ సినిమాల్ని ప్రమోట్ చేయడానికి ఆసక్తి చూపిస్తూ ఉంటారు.అయితే ప్రమోషన్స్ ఎంత బాగా చేసినా, ఆ ప్రమోషన్స్ లో సదరు చిత్రంలో నటించిన నటీనటులు పాల్గొనకపోతే ఏదో వెలితి కనిపిస్తూనే ఉంటుంది. పైగా లేని పోని వార్తలు కూడా వస్తుంటాయి. అలాంటప్పుడు సినిమా కంటే ఆ లేనిపోని వార్తల వైపే దృష్టి మరలిపోతుంది. ఇప్పుడు అలాంటి పరిస్థితే ఏర్పడింది. మలయాళ భామ అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రలో ఏఆర్ జీవా డైరెక్టర్ గా పరిచయమవుతున్న సినిమా లాక్‌డౌన్.వాస్తవానికి ఈ సినిమా ఎప్పుడో రిలీజవాల్సింది కానీ కొన్ని కారణాల వల్ల పలు వాయిదాలు పడి ఆఖరికి జనవరి 30న ప్రేక్షకుల ముందుకు రానుంది. మరికొన్ని గంటల్లో రిలీజ్ కానున్న ఈ సినిమాకు బజ్ చాలా తక్కువ ఉంది. పైగా లైకా ప్రొడక్షన్స్ లాంటి సంస్థ మద్దతు ఉన్నప్పటికీ చెన్నై తప్ప మిగిలిన మెయిన్ సిటీల్లో కూడా ఈ సినిమాకు ఎలాంటి షో లు కేటాయించలేదు.ఇక అసలు విషయానికొస్తే ఈ సినిమా విషయంలో అనుపమ పరమేశ్వరన్ సైలెంట్ గా ఉండటం అందరినీ ఆశ్చర్యపరుస్తుంది. ఈ సినిమా రిలీజ్ డేట్ అనౌన్స్ చేసినప్పుడు కానీ, దానికి ముందు కానీ, ఈ సినిమా గురించి అనుపమ సోషల్ మీడియాలో ఎలాంటి పోస్ట్ చేసింది లేదని, లైకా ప్రొడక్షన్ ప్రమోషన్స్ విషయంలో తమ వంతు కష్టం తాము పడుతున్నప్పటికీ, అనుపమ మాత్రం ఎలాంటి ప్రమోషన్స్ చేయకపోవడమేంటనేది అందరినీ ఆలోచనలో పడేసింది. ఇవన్నీ చూస్తుంటే అనుపమకు, చిత్ర యూనిట్ కు మధ్య ఏదైనా ప్రాబ్లమ్ ఉందే అనే విధంగా కూడా అనుమానాలొస్తున్నాయి. మరి ఈ విషయంలో అనుపమ ఇప్పటికైనా క్లారిటీ ఇస్తుందేమో చూడాలి.

# నవీన్ పోలిశెట్టి నెక్స్ట్ ఎవరితో..?



యువ హీరోల్లో తన టాలెంట్ తో ఆడియన్స్ ని మెప్పిస్తూ వస్తున్నాడు నవీన్ పోలిశెట్టి. రీసెంట్ గా సంక్రాంతికి అనగనగా ఒక రాజు సినిమాతో వచ్చి మరోసారి తన సత్తా చాటాడు. సంక్రాంతి సినిమా అంటే ఎలా ఉండాలో అలా కథ రొటీన్ గా అనిపించినా మంచి విలేజ్ బ్యాక్ డ్రాప్ కథ కథనాలతో అనగనగా ఒక రాజు రేసులో సక్సెస్ ఫుల్ గా నిలిచింది. ఐతే అనగనగా ఒక రాజు కోసం 2 ఏళ్లు టైం తీసుకున్న నవీన్ పొలిశెట్టి నెక్స్ట్ ఏ సినిమా చేస్తాడన్న డిస్కషన్ మొదలైంది.నవీన్ పొలిశెట్టి సినిమాల్లో విషయం ఉంటుంది. అతను రెండేళ్లకు ఒకసారి సినిమా చేసినా సరే టికెట్ వర్తీ అనిపించేలా ఇంప్రెస్ చేస్తాడు. ఐతే నిజంగానే అతను తీసే సినిమా కోట్ల బడ్జెట్ పాన్ ఇండియా రిలీజ్ అయితే 2, 3 ఏళ్లకు ఒకటి తీసినా పని అవుద్ది. కానీ సింపుల్ కథలకే తను అంత టైం తీసుకోవడం వల్ల రేసులో మరికొంతమంది ముందుకు వెళ్లారు. ఈ విషయాన్ని కచ్చితంగా నవీన్ పొలిశెట్టి గుర్తించాల్సిందే.అనగనగా ఒక రాజుకి లేట్ తనకు యాక్సిడెంట్ వల్ల అతని తెలిసిందే. ఐతే ఇక మీదట అయినా నవీన్ ఏడాదికి ఒకటి కుదిరితే రెండు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వస్తే బాగుంటుందని చెప్పొచ్చు. నవీన్ ఒక మంచి ఎంటర్టైనర్ గా ప్రేక్షకుల దగ్గర మార్కులు కొట్టేశాడు. అతని సినిమా అయితే పక్కా చూడొచ్చు అనే నమ్మకం కలిగించాడు.ఐతే ఈ టైంలోనే మంచి కథలతో కాస్త వర్క్ స్పీడ్ అప్ చేస్తేనే నవీన్ కి వరుస సినిమాలు పడే ఛాన్స్ ఉంటుంది. నవీన్ సినిమా కథల విషయంలో తన ఇన్వాల్వ్ మెంట్ ఉంటుంది. అందుకే స్టోరీ, డైలాగ్స్, స్క్రీన్ ప్లే వీటితో తను ఆఫ్ స్క్రీన్ చాలా టైం తీసుకుంటున్నాడు. ఐతే అనుదీప్ లాంటి డైరెక్టర్ తో మాత్రం అనుదీప్ కేవలం తన పని తాను చేసుకున్నాడు.అనగనగా ఒక రాజు ప్రాజెక్ట్ ఒక డైరెక్టర్ మధ్యలో నుంచి టేకప్ చేశాడు కాబట్టి నవీన్ అలా చేశాడు కానీ నెక్స్ట్ సినిమా మాత్రం కథ ఓకే చేశాక తన డ్యూటీ తను చేసుకునే ఛాన్స్ ఉంది. ఐతే నవీన్ సినిమాల విషయంలో వేగం పెంచాల్సిన అవసరం ఉంది. అనగనగా ఒక రాజు తో సక్సెస్ కొట్టిన అతను ఈ ఇయర్ మరో సినిమా తీసుకొచ్చే ప్లాన్ చేస్తే బాగుంటుందని నవీన్ పొలిశెట్టి ఫ్యాన్స్ కోరుతున్నారు. మరి అది ఎవరితో ఎలా సెట్ అవుతుంది అన్నది తెలియాల్సి ఉంది.నవీన్ పొలిశెట్టి నెక్స్ట్ సినిమాకు మంచి బజ్ ఏర్పడింది. ఐతే క్రేజీ కాంబినేషన్ సెట్ చేసుకునే పనిలోనే చర్చలు చేస్తున్నట్టు తెలుస్తుంది. నవీన్ తో సినిమా అంటే డైరెక్టర్స్, ప్రొడ్యూసర్స్ కూడా రెడీ అనేస్తున్నారు.

# లెనిన్ తర్వాత అఖిల్ ప్లాన్ ఏంటి..?

అక్కినేని యువ హీరో అఖిల్ ప్రస్తుతం లెనిన్ అంటూ రాబోతున్నాడు. సితార ఎంటర్టైన్మెంట్స్, అన్నపూర్ణ స్టూడియోస్ కలిసి నిర్మిస్తున్న ఈ సినిమాను మురళి కిషోర్ అబ్బూరు డైరెక్ట్ చేస్తున్నారు. సినిమాలో భాగ్య శ్రీ బోర్స్ హీరోయిన్ గా నటిస్తుంది. ఐతే లెనిన్ సినిమా అసలైతే లాస్ట్ ఇయర్ నవంబర్ రిలీజ్ ప్లాన్ చేయగా ఆ తర్వాత వాలెంటైన్ వీక్ రిలీజ్ అనుకున్నారు. కానీ ఫైనల్ గా మే 1న ఈ సినిమా రిలీజ్ లాక్ చేశారు. సమ్మర్ లో సత్తా చాటేందుకు అఖిల్ తన క్రేజీ సినిమా లెనిన్ తో రాబోతున్నాడు.ఐతే లెనిన్ సినిమా యాక్షన్ కం లవ్ ఎంటర్టైనర్ గా వస్తుందని తెలుస్తుంది. సినిమాలో అఖిల్ లుక్స్ ఇంప్రెస్ చేశాయి. అఖిల్, భాగ్య శ్రీ జోడీ కూడా సినిమాకు హైలెట్ అయ్యేలా ఉంది. ఐతే అఖిల్ లెనిన్ రిలీజ్ కు రెడీ అవుతుండగా ప్రస్తుతం నిర్మాణానంతర కార్యక్రమాలు జరుపుకుంటుంది. ఐతే ఈ సినిమా తర్వాత అఖిల్ నెక్స్ట్ సినిమా ఏంటన్న డిస్కషన్ మొదలైంది.అఖిల్ ఏజెంట్ తర్వాత కూడా ఏ సినిమా చేస్తున్నాడు అంటూ రకరకాల చర్చలు జరిగాయి. ఐతే సైలెంట్ గా లెనిన్ ని సెట్స్ మీదకు తీసుకెళ్లి టీజర్ తో సర్ ప్రైజ్ చేశారు. లెనిన్ తర్వాత అయినా అఖిల్ నెక్స్ట్ సినిమాను వెంటనే స్టార్ట్ చేస్తే బాగుంటుందని అక్కినేని ఫ్యాన్స్ కోరుతున్నారు. కెరీర్ లో ఒక మాస్ హిట్ కోసం ఎదురుచూస్తున్న అఖిల్ లెనిన్ తో అది సాధించేలా కనిపిస్తున్నాడు. ఒక పక్కా కమర్షియల్ సినిమా మీటర్ లోనే లెనిన్ వస్తుంది.అఖిల్ లో ఉన్న మాస్ స్టైంత్ చూపించేలా లెనిన్ వస్తుంది. ఐతే నెక్స్ట్ సినిమా విషయంలో మరీ లేట్ చేయకుండా త్వరగా ఫిక్స్ చేయాలని ఫ్యాన్స్ కోరుతున్నారు. అసలైతే అఖిల్ తో యువి సినిమాస్ ఇంకా హోంబలె



ప్రొడక్షన్స్ కూడా మూవీస్ ప్లానింగ్ ఉందని టాక్. ఐతే వాటిపై క్లారిటీ రావాల్సి ఉంది.ఆఫ్టర్ మ్యారేజ్ అఖిల్ ఇక తన ఫోకస్ అంతా సినిమాల మీదే పెడుతున్నాడు. లెనిన్ సినిమాతో కమర్షియల్ సక్సెస్ అందుకుని నెక్స్ట్ సినిమాలతో పాన్ ఇండియా అటెంప్ట్ చేయాలనే ప్లానింగ్ లో ఉన్నాడని తెలుస్తుంది. లెనిన్ సినిమాలో ముందు శ్రీలీల హీరోయిన్ గా ఫిక్స్ అవగా ఆమెతో కొంత పార్ట్ షూటింగ్ కూడా చేశారు. కానీ మధ్యలో శ్రీలీల ప్రాజెక్ట్ నుంచి ఎగ్జిట్ అవగా ఆ ప్లేస్ లో భాగ్య శ్రీ వచ్చి చేరింది. టాలీవుడ్ లో వరుస క్రేజీ ప్రాజెక్ట్ లతో భాగ్య శ్రీ సూపర్ క్రేజ్ తెచ్చుకుంటుంది. ఈ ఇయర్ లెనిన్ తోనే తన హిట్ ఖాతా తెరవాలని చూస్తుంది అమ్మడు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM